RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్
సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

ప్రచురణ-వరంగల్ రంగారెడ్డి ఎడిటర్: బాదావత్ బాలాజి సంపుటి :04 సంచిక :15 శుక్రవారం 11 ఏప్రిల్ 2026 పేజీలు -8 వెల రూ 5-00

## సైడ్ పార్టీని పట్టుకున్న
# కవిత వ్యూహం ఏంటి..?



**హైదరాబాద్, ఏప్రిల్ 10:**రాజకీయం అంటేనే ఎత్తుగడలు.. మరీ ముఖ్యంగా సొంత గూడు వదిలి బయటకు వచ్చిన నేతలు వేసే అడుగులు చదరంగంలో ఎత్తుల కంటే వేగంగా మారుతుంటాయి. ఈ నెలలోనే ఎజెండాను ప్రకటిస్తానని చెబుతున్న మాజీ ఎంపీ కవిత ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. సహజంగా కొత్త పార్టీ పెడితే అధికార పక్షాన్ని టార్గెట్ చేయడం ఆనవాయితీ.. కానీ, కవిత మాత్రం దీనికి భిన్నంగా వెళు తున్నారు. అధికార కాంగ్రెస్‌ను కాదని, బలహీనపడ్డ 'కారు' (బీఆర్ఎస్) వెంటే ఆమె ఎందుకు పడుతున్నారు..? ఈ వ్యూహం వెనుక ఉన్న అసలు లెక్కలేంటో చూద్దాం. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ఐకాన్ లీడర్‌గా ఎదిగారు. ఆయన ఇమేజ్ మరోసారి పార్టీని అధికారంలోకి తెస్తుందన్న విశ్వాసం ప్రజల్లో ఉంది. ఇలాంటి సమయంలో బలంగా ఉన్న రేవంత్ రెడ్డిని కదిపితే అనవసరమైన ఇబ్బందులు తప్ప ప్రయోజనం - మిగతా3లో

రిపోర్టర్లు కావలెను
అక్షర సవాల్
తెలుగులో రాయగల సమర్థత,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న
'అక్షర సవాల్'
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు
నియోజకవర్గాల పరిధిలో రిపోర్టర్లు కావాలి.
జిల్లాల వారిగా అనుభవజ్ఞులైన
అడ్వర్టైజింగ్ మేనేజర్లు, ఆఫీసర్లు కావలెను
ఇంకెందుకు ఆలస్యం...
9347332442 నంబర్‌కు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

## తెలంగాణలో 2 లక్షల
# రేషన్ కార్డుల రద్దు

**హైదరాబాద్, ఏప్రిల్ 10:**రాష్ట్రంలో రేషన్ కార్డుల అనర్హుల జాబితాను గుర్తించే పనిలో అధికారులు పడ్డారు. విజిలెన్స్ అధికారులు రహస్యంగా ఆడిట్ నిర్వహించగా.. భారీగా అవకతవకలు ఉన్నట్లు తేలింది. దీంతో ఆ రేషన్ కార్డులను రద్దు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. అంతేకాకుండా రేషన్ కార్డు ద్వారా ఇప్పటివరకు పొందిన సబ్సిడీని కూడా రికవరీ చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఇప్పుడు రేషన్ కార్డుదారుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.తెలంగాణలో అనర్హులకు 1.40 లక్షల రేషన్ కార్డులను రద్దు చేసినట్లు ఇటీవలె కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభానియా పార్లమెంటుకు చెప్పిన సంగతి తెలిసిందే. మరోవైపు రేవంత్ రెడ్డి సర్కార్ కూడా అనర్హులు కలిగి ఉన్న రేషన్ కార్డుల ఏరివేత ప్రక్రియను ముమ్మరంగా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో




భాగంగానే తెలంగాణ విజిలెన్స్ విభాగం.. గుట్టు చప్పుడు కాకుండా.. రేషన్ కార్డులకు - మిగతా5లో

## గులాబీలో
# అంతర్మథనం....

**హైదరాబాద్, ఏప్రిల్ 10:**ముందు వచ్చిన చెవుల కంటే.. వెనుక వచ్చిన కొమ్ములు వాడి అంటారు. మిగతా రంగాలలో ఏమోగానీ.. రాజకీయాల్లో మాత్రం ఈ సామెత నూటికి నూరు శాతం సరిపోతుంది. అధికారంలోకి రాకముందు పార్టీలు మొత్తం ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడతాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం ఆ అధికారాన్ని మరింత సుస్థిరం చేసుకోవడానికి తాపత్రయపడతాయి. ఇందులో ఆ పార్టీ.. ఈ పార్టీ అని తేడా లేదు.. అన్ని అలానే ఉన్నాయి.తెలంగాణ రాష్ట్రంలో 2014లో జరిగిన ఎన్నికల్లో నాటి తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింది.. అప్పుడు ఆ పార్టీకి గొప్పగా చెప్పుకునే సీట్లు రాలేదు. దీంతో ఆపరేషన్ ఆకర్ష్ కు తెరలేపింది. టిడిపి నుంచి మొదలు పెడితే కాంగ్రెస్ పార్టీ వరకు అందరూ ఎమ్మెల్యేలను తన




పార్టీలో చేర్చుకుంది. చివరికి - మిగతా5లో

## తెలంగాణలో...
# ఒంటరి పోరే

**హైదరాబాద్, ఏప్రిల్ 10:**తెలంగాణలో బీజేపీ ఇక ఒంటరిపోరుకే సిద్ధమవుతుంది. ఎటువంటి పొత్తులకు సిద్ధపడకూడదని నిర్ణయించినట్లు కనపడుతుంది. రానున్న కాలంలో టీడీపీ, జనసేనతో పొత్తు పెట్టుకుంటుందన్న ప్రచారాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు బహిరంగంగానే ఖండించారు. ఆ పొత్తు వల్ల ప్రమాదమే కాని... ప్రయోజనం లేదని తెలంగాణ బీజేపీ నేతలు ఫిక్స్ అయినట్లుంది. మొన్నటి మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ప్రచారానికి రావాలని ఆహ్వానించిన నేతలు తర్వాత మాత్రం ఆ ఆలోచనను విరమించుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ఎవరితో పొత్తు ఉండదని ప్రకటించారు. దీని వెనకకూడా అదే కారణమని అంటున్నారు. టీడీపీ, జనసేనలకు ఆంధ్రాపార్టీలుగా ముద్ర పడింది. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీలు పొత్తులో ఉన్నాయి. అయితే తెలంగాణకు వచ్చే సరికి ఆ పొత్తు పనిచేయదు. కూటమి వికటిస్తుంది. సెంటిమెంట్ అంటుకుంటే అసలుకే మోసం వస్తుంది. అందుకే ఏఎన్నికల్లోనూ టీడీపీ, జనసేనలతో నేరుగా పొత్తు పెట్టుకోకూడదని రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ఇదే అభిప్రాయం కేంద్ర నాయకత్వంలోనూ ఉంది.తెలంగాణలో బీజేపీ ఒంటరిగా ఎదుగుతుంది.



ఇప్పటికే గతం కంటే బలంగా తయారయింది. అలాంటి సమయంలో అనవసరపు పొత్తులకు వెళ్లి పార్టీని ప్రజల్లో పలుచన చేయకూడదని భావిస్తున్నారు. ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి రావడం పెద్ద కష్టమేమీ కాదని, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకూ ఇదే సూత్రాన్ని పాటించాలని రాష్ట్ర నాయకత్వం కేంద్ర నాయకత్వానికి తెలియజెప్పిందని, అందుకు హైకమాండ్ కూడా అంగీకరించిందంటున్నారు. మరొకవైపు టీడీపీ, జనసేన ఓటు బ్యాంకు తమకు టర్న్ అయ్యే అవకాశం కూడా లేదని, పొత్తు పెట్టుకుంటే ఆ ఓట్లు పడకపోగా, పడే ఓట్లు కూడా రావన్నది పార్టీ నేతల అంచనాగా ఉంది.

## 2028 నాటికి జిల్లాల
# పునరవ్యవస్థీకరణ...

**హైదరాబాద్, ఏప్రిల్ 10:**రాష్ట్రంలో పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమా? లేక రాజకీయంగా పట్టు సాధించడమా? కారణం ఏదైనా తెలంగాణలో జిల్లాల సరిహద్దుల మార్పు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) చేసిన జిల్లాల విభజనలో లోపాలున్నాయని, శాస్త్రీయత లేదని భావించిన కాంగ్రెస్ సర్కార్, ఇప్పుడు సర్జరీకి సిద్ధమైంది. ఈ మార్పులు కేవలం భౌగోళిక సరిహద్దులకే పరిమితమా? లేక కొత్త జిల్లాల ఏర్పాటుకు దారితీస్తాయా? అన్నది ఆసక్తికరంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విభజనలో కొన్ని ప్రాంతాలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం కలిపారని, దీనివల్ల ప్రజలకు దూరాభారం పెరిగిందని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. రేవంత్ రెడ్డి వ్యూహం ప్రకారం.. కేవలం జిల్లాల సంఖ్యను పెంచడం కాకుండా, భౌగోళికంగా, పరిపాలనా పరంగా ప్రజలకు దగ్గరగా ఉండేలా సరిహద్దులను సవరించడమే ప్రధాన లక్ష్యం. ఇప్పటికే ఐఏఎస్ అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకున్న ప్రభుత్వం, ఏ ఏ జిల్లాలను విడగొట్టాలి లేదా ఏ ప్రాంతాలను పక్క జిల్లాల్లో కలపాలి అనే అంశంపై



ప్రాథమిక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభం కావడంతో, నిబంధనల ప్రకారం.. జిల్లాల సరిహద్దులను మార్చడానికి వీలులేదు. ఈ ప్రక్రియ 2028 చివరి నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం తన పదవీకాలం ముగిసేలోగా ఈ భారీ ఆపరేషన్ పూర్తి చేయాలని చూస్తోంది. దీనివల్ల రాబోయే అసెంబ్లీ ఎన్నికల - మిగతా5లో

# కేసీఆర్‌ను కలిసిన జీవన్ రెడ్డి...

## 'దేవుడే నన్ను పంపాడు' అంటూ భావోద్వేగం

**హైదరాబాద్,అక్షర సవాల్ :** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక ఘట్టం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను శుక్రవారం కలిశారు. కేసీఆర్ ఆయనను సాదరంగా ఆహ్వానించి, ఆలింగనం చేసుకుని, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డితో పాటు ఆయన కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కూడా ఆయనతో పాటు ఉన్నారు. పాత మిత్రులు కలవడంతో అక్కడ ఎంతో ఆత్మీయ వాతావరణం నెలకొంది. కేసీఆర్‌ను చూడగానే జీవన్ రెడ్డి ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు. అన్నా.. నన్ను దేవుడే మీ దగ్గరికి పంపాడు, మీతో కలిసి పనిచేయమని కోరాడు అంటూ తన మనసులోని మాటను పంచుకున్నారు. తెలంగాణకు నష్టం జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాల్సిన అవసరం ఉందని జీవన్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. చాలా కాలం తర్వాత ఇన్నాళ్లకు కలిసి పనిచేసే అవకాశం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అంతకు ముందు, ఎర్రవెల్లికి చేరుకున్న



జీవన్ రెడ్డికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు ఘనస్వాగతం పలికారు.

## భద్రకాళి లో పూడికతీత
# వేగవంతం...

**మట్టి తీసి ప్రభుత్వ స్థలాల్లో డంపింగ్...**
**7.76. లక్షల క్యూబిక్ మీటర్ల టార్గెట్..**
**నేటికీ 2 లక్షల క్యూబిక్ మీటర్ల పూర్తి...**
**కలెక్టర్ పర్యవేక్షణలో... ప్రభుత్వ స్థలాల రక్షణకు... మట్టి తరలింపు ...**
**నీటిపారుదుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్..కిరణ్ కుమార్**

**వరంగల్ ప్రతినిధి,ఏప్రిల్ 10 అక్షర సవాల్ :** కలెక్టర్ ఆదేశాలతో... భద్రకాళి చెరువును సుందరంగా తీర్చిదిద్దేందుకు.. మట్టిని తరలించాలని సంకల్పంతో.... గడువు లోపే మట్టిని తరలించి.. హనుమకొండలోని నాలుగు ప్రభుత్వ స్థలాల్లో.. డంపింగ్ను చేస్తున్నట్లు హనుమకొండ నీ పాఠశాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే భద్రకాళి చెరువు కొన్ని వందల సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు తీయించిన అతి పెద్ద చెరువు.. ఆనాడు త్రాగునీరుకు ఈ చెరువు



ఎంతో ఉపయోగపడేది.. వరంగల్ మహానగరంలో.. - మిగతా2లో

# సంపాదకీయం

## ఓబీసీ మహిళలకు.. ప్రత్యేక కోటా ఇవ్వాల్సిందే!

చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని 33 శాతానికి పెంచే నారీశక్తి వందన్ అధినియం ప్రజాస్వామ్యానికి ఒక శుభపరిణామం. దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఎప్పటినుంచో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టం ఒక కీలక ముందడుగు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలైతే దేశ రాజకీయాల్లో స్త్రీ పురుష సమానత్వం దిశగా మరో కీలక ముందడుగు పడినట్లే. అయితే శాసనపరమైన ప్రక్రియలు ఏళ్ల తరబడి సాగితే, మహిళలు ఈ అవకాశాల కోసం ఇంకా ఎక్కువకాలం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. ఓబీసీ మహిళల ప్రాతినిధ్యం గురించి కూడా నేతలు స్పష్టత ఇవ్వాలి. దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఎప్పటినుంచో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టం ఒక కీలక ముందడుగు.. 33 శాతం రిజర్వేషన్ ఒక పెద్ద నిర్ణయం అయినప్పటికీ, ఆ రిజర్వేషన్లలో సామాజిక న్యాయం ప్రతిఫలించాలంటే ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా తప్పనిసరి. అందుకు తగ్గ ప్రకటన ప్రభుత్వం నుండి రావాల్సి ఉంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలైతే దేశ రాజకీయాల్లో స్త్రీ-పురుష సమానత్వం దిశగా మరో కీలక ముందడుగు పడినట్లే. ప్రస్తుతం లోక్‌సభలో 74 మంది మహిళా ఎంపీలు ఉన్నారు.. లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్య 534లో ఇది కేవలం 13.8 శాతం మాత్రమే.. జనాభాలో సగభాగం ఉన్న స్త్రీలు దేశాన్ని శాసించే లోక్‌సభలో ఇంత తక్కువ ప్రాతినిధ్యం కలిగి ఉండటం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. 33 శాతం రిజర్వేషన్ అమలులోకి వస్తే, ఇప్పుడున్న సీట్ల పరంగా లోక్‌సభలో మహిళల సంఖ్య ఒకేసారి 180కి పెరుగుతుంది. ఓబీసీ వర్గాలు ఇప్పటికే అనేక అడ్డంకులను, ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా బలమైన వర్గాలకు చెందిన మహిళలు ఎన్నికల్లో సులభంగా పోటీ చేసే స్థితిలో ఉన్నారు.. వారికి అవసరమైన వనరులు, మద్దతు, వ్యవస్థాపక బలం అందుబాటులో ఉంటాయి. కానీ ఓబీసీ మహిళలు మాత్రం ఆర్థిక వనరుల కొరత, సామాజిక అడ్డంకులు, రాజకీయ పరిచయాల లోపం వంటి సమస్యలను ఎదుర్కొంటూ ముందుకు రావాల్సి వస్తోంది. రిజర్వేషన్ ఉన్నప్పటికీ, పోటీ చేయడానికి అవసరమైన వనరులు లేకపోతే ఆ రిజర్వేషన్ ఎంతవరకు ప్రయోజనం చేకూరుస్తుంది అందుకే మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేకంగా కోటా కల్పించడం అత్యవసరం. ఇది ఒక వర్గానికి ఇచ్చే ప్రత్యేక ప్రయోజనం కాదు. సమాజంలో ఉన్న అసమానతలను సరిచేయడానికి తీసుకోవాల్సిన న్యాయబద్ధమైన చర్య. ఒకవేళ ఈ అంశాన్ని విస్మరిస్తే, మహిళా రిజర్వేషన్లు ప్రధానంగా అగ్రవర్గ మహిళలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలి. రాజకీయ పార్టీల బాధ్యత కూడా కీలకం. టికెట్లు కేటాయించే సమయంలో ఓబీసీ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళా సాధికారత అనేది సమగ్ర భావన. ఒక మహిళా నేత ఎన్నికల బరిలో ఉంటే మహిళా ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా, మౌలిక సమస్యలపై చర్చ జరుగుతుంది. అవకాశాల కోసం ఎదురుచూసే దశ నుంచి, అవకాశాలను శాసించే దశకు మహిళలు చేరుకోవాలి. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో మానవత్వం, పారదర్శకత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.. ఈ మార్పు కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే పరిమితం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బీసీ నేతకు ఉంది. అందుకే మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేకంగా కోటా కల్పించడం అత్యవసరం. ఇది ఒక వర్గానికి ఇచ్చే ప్రత్యేక ప్రయోజనం కాదు; సమాజంలో ఉన్న అసమానతలను సరిచేయడానికి తీసుకోవాల్సిన న్యాయబద్ధమైన చర్య. ఒకవేళ ఈ అంశాన్ని విస్మరిస్తే, మహిళా రిజర్వేషన్లు ప్రధానంగా అగ్రవర్గ మహిళలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలి. రాజకీయ పార్టీల బాధ్యత కూడా కీలకం - టికెట్లు కేటాయించే సమయంలో ఓబీసీ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళా సాధికారత అనేది సమగ్ర భావన. ఒక మహిళా నేత ఎన్నికల బరిలో ఉంటే మహిళా ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా, మౌలిక సమస్యలపై చర్చ జరుగుతుంది. అవకాశాల కోసం ఎదురుచూసే దశ నుంచి, అవకాశాలను శాసించే దశకు మహిళలు చేరుకోవాలి. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో మానవత్వం, పారదర్శకత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పు కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే పరిమితం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బీసీ నేతకు ఉంది. మహిళా ప్రజాప్రతినిధుల్లో కోటీశ్వరులే అధికంగా ఉన్నారని ఏడీఆర్ వెల్లడించింది. మొత్తం 464 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తుల విలువ రూ.17.30 కోట్లు కాగా, మొత్తం ఆస్తుల విలువ రూ.8,234 కోట్లు అని తెలిపింది. అత్యధిక ఆస్తులు కలిగిన మహిళా ఎమ్మెల్యేగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడీపీ నేత వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఉన్నారు. ఆమె ఆస్తుల విలువ రూ.291 కోట్లుగా ఏడీఆర్ తెలిపింది. ఇంతటి పోటీని తట్టుకుని పేద బీసీలు నిలబడగలరా ఆర్థికంగా బీసీలు ఏ స్థాయిలో ఉన్నారో అందరికీ తెలిసిందే.. ఇప్పుడిప్పుడే కష్టాలను దాటి ముందుకు వస్తున్నారు. అందుకే ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా తప్పనిసరి చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా ఇస్తేనే న్యాయం, ధర్మం.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం...

**నివాళులర్పించిన గ్రామస్తులు**

**నర్సంపేట, అక్షర సవాల్ :** నర్సంపేట మండలం భోజన తండా గ్రామంలో ఈరోజు బిభూక్యా దంజి అకాల మరణం చెందడం భోజ్యానాయక్ తండాకు తీరని లోటు. ఈ విషాద ఘటన మనందరినీ తీవ్రంగా కలచివేసింది.ఆయన అకాల మరణంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ సందర్భంలో, బిగ్రామ మొదటి పౌరుడిగా మరియు హైట్రిక్ సర్పంచ్‌గా వీరన్న తాను తీసుకున్న నిర్ణయం ప్రకారం, అకాల మరణం చెందిన కుటుంబాలకు 5.000 ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో, భూక్యా దంజి గారి కుటుంబానికి 5.000 సహాయం అందించారు. అలాగే వారియర్స్ తరపున డి.ఎస్.పి నారాయణ నాయక్ 16 వేలు



ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా లలిత, వీరునాయక్, సర్పంచ్, ఉప సర్పంచ్ . సునీత, భూక్య (గుడి) వీరు, తాప్సీ, నరేష్, పీటర్, శ్రీనివాస్, రాజు, వీరన్న,



గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# కాకతీయ మెడికల్ కాలేజీ ర్యాగింగ్...

**కేసు నమోదు చేసిన పోలీసులు**

**మట్వాడ సిఐ కరుణాకర్**

**వరంగల్ క్రైమ్,ఏప్రిల్ 10 అక్షర సవాల్ :** 2026 మార్చి 29 రాత్రి కాకతీయ మెడికల్ కాలేజీలోని గౌతమ పురుషుల హాస్టల్ టెర్రస్‌పై 2023 బ్యాచ్‌కు చెందిన గంగుల బద్రీనాథ్, కె. మోసెస్ షాలెం రాజ్, జోగిపర్తి తేజ, ధరావత్ ఆనంద్ నాయక్, తలారి మహేష్, గండమల్ల ఆంథోనయ్య, మద్దాల కోమల్ హితేష్ అనే ఏడుగురు సీనియర్ విద్యార్థులు జూనియర్లను శారీరక మరియు మానసిక హింసకు గురిచేస్తూ.. ర్యాగింగ్ కు పాల్పడినందున వారిపై కేసు నమోదు చేసినట్లు మట్వా వాడ సిఐ కరుణాకర్ తెలిపారు. (యూ జి సి )యాంటీ-ర్యాగింగ్ హెల్ప్‌లైన్‌కు అందిన ఫిర్యాదు ఆధారంగా ప్రిన్సిపాల్ మరియు యాంటీ-ర్యాగింగ్ కమిటీ జరిపిన అంతర్గత విచారణలో, బాధితులను “నీల్ డౌన్” మరియు “ఎయిర్ చైర్” వంటి భంగిమల్లో ఉంచి వేధించినట్లు తేలింది. తక్షణ చర్యగా కాలేజీ యాజమాన్యం ఆ ఏడుగురిని హాస్టల్ నుండి శాశ్వతంగా బహిష్కరించడమే కాకుండా, ఆరు నెలల పాటు విద్యా కార్యకలాపాల నుండి సస్పెండ్ చేసింది. ఈ ఘటనపై ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సంధ్య ఫిర్యాదు మేరకు మట్వాడా పోలీసులు నిందితులపై తెలంగాణ ర్యాగింగ్ నిరోధక చట్టం, 1997లోని సెక్షన్ 4(అ), 4(ఆఆఆ) మరియు భారతీయ న్యాయ సంహిత (దీఘా) లోని సెక్షన్లు 189, 126(2), 127(2), 190 కింద కేసులు నమోదు చేశారు.అక్రమంగా గుమిగూడటం, అడ్డుకోవడం మరియు నిర్బంధించడం వంటి అభియోగాలపై ప్రస్తుతం మట్వాడా ఇన్‌స్పెక్టర్ విచారణ జరుపుతున్నారు.విద్యాసంస్థల్లో భద్రతా ప్రమాణాలను కాపాడటానికి మరియు బాధ్యులను చట్టరీత్యా కఠినంగా శిక్షించడమే లక్ష్యంగా ఈ చట్టపరమైన చర్యలు చేపడ తామని సీఐ తెలిపారు.

# నైపుణ్యమే యువత భవిష్యత్తుకు బాట

## పాలిటెక్నిక్ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే రేవూరి పిలుపు

**పరకాల, ఏప్రిల్ 10 అక్షర సవాల్:** పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్యే ఆసక్తిగా వీక్షించి అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, పాలిటెక్నిక్ విద్య ఉద్యోగ అవకాశాలకు మాత్రమే కాకుండా నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, పరిశ్రమల స్థాపనకు బలమైన పునాది అని పేర్కొన్నారు. టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరుచుకుని భవిష్యత్తులో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ చిన్నతరహా పరిశ్రమలను స్థాపించి, స్వయం ఉపాధి సాధించడంతో పాటు ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా యువత ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధనకు కృషి చేయాలని ప్రోత్సహించారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్న ఆయన, కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పలువురు



ప్రముఖులు పాల్గొన్నారు.

# అనంతలక్ష్మి కళాశాలలో 99 రోజుల ప్రణాళిక...

**వరంగల్, అక్షర సవాల్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం సందర్భంగా అనంత లక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల మరియు పీపుల్స్ కమ్యూనిటీ మెడియేషన్ సెంటర్ ఆధ్వర్యంలో మహా ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం అనంత లక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. అనసూయ పర్యవేక్షణలో, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పుల్లూరి కళ్యాణ్ సమన్వయంతో జరిగింది.ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు డా. శ్రీదేవి, డా. కవిత, డా. మధు, డా. హిరణ్మయి, డా. శ్వేత పాల్గొన్నారు.ఈ కార్యక్రమం శుక్రవారం వరంగల్ నగరంలోని శంభునిపేట పోతన లైబ్రరీలో ఉన్న పీపుల్స్ కమ్యూనిటీ మెడియేషన్ సెంటర్‌లో జరిగింది.ఈ ఆరోగ్య శిబిరానికి జీడబ్ల్యూఎంసీ కార్పొరేటర్ పోషాల పద్మ గారు, కార్పొరేటర్ గుండు చందన గారు, మాజీ కార్పొరేటర్ కేదల పద్మ గారు, స్థానిక కాంగ్రెస్ నాయకురాలు మంథిని సునీత , కళాశాల మరియు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డా. బాల్నే సాంబమూర్తి గారు, ధర్మపురి రాజా గోవిందు గారు, మండల పర్షరాములు, రావుల బాలరాజు , వడ్నాల నరేందర్ గారు, పి. పెద్దయ్య గారు, కె. సాంబయ్య , డి. దయాకర్ హాజరయ్యారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా రోగులు సేవలను వినియోగించుకున్నారు.

# వేసవి వేడి మధ్య చల్లని సేవ

**- అలంఖానిపేటలో చలివేంద్రం ప్రారంభం**




**నెక్కొండ, ఏప్రిల్ 10 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖానిపేట గ్రామంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాల ఎదుట చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా-శ్రావణ్ గౌడ్ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గ్రామస్తులు,విద్యార్థులు,ప్రయాణికులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సురేష్,వార్డు సభ్యులు చీకటి వెంకన్న,ఆకుల ఉప్పలయ్య,ఇడంపాక లక్ష్మి,బీసీ సెల్ అధ్యక్షుడు కోలా నరేష్,మంగిశెట్టి శ్రీనివాస్,మంగిశెట్టి మల్లయ్య,రాంపెల్లి రవి,కర్నూరపు యాకయ్య,నర్లపూరపు మహేందర్,మాదాసు రామచంద్రు,గాజుల శ్రీకాంత్,ప్యారం మొగిలి,నక్కల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి లో పూడికతీత వేగవంతం...

- మొదటి పేజీ తరువాయి

భద్రకాళి దేవాలయం ఆనుకొని భద్రకాళి చెరువు గత 20 ఏళ్ల క్రితం త్రాగునీటికి ఎంతో ఉపయోగపడేది... రాను రాను... బొంది వాగు నుండి, కరీమాబాద్ శివనగర్ అగర్తల నుండి మురికి నీరు వచ్చి చేరుతుండడంతో... త్రాగునీటికి బ్రేక్ పడింది.. ఆనాటి నుండి కేవలం మత్స్యకారులు చేపల పెంపకానికి మాత్రమే వాడుకునేది.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక.. స్థానిక ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారధ్యంలో... భద్రకాళి చెరువును అభివృద్ధి చేయాలనే పట్టుదలతో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో పాటు, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ లతో పలుమార్లు చర్చించి భద్రకాళి చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని రూట్ మ్యాప్..,కూడా, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, ఇరిగేషన్ ఇరిగేషన్ శాఖల సమన్వయంతో గత ఏడాది చెరువులో మట్టి తీయుటకు టెండర్లను పిలిచారు... గత ఏడాది సుమారు రెండు కోట్ల అరవై ఒక్క లక్షలు ఆదాయం ప్రభుత్వానికి సమకూర్చింది. గత ఏడాది పనులు నత్త నడకన నడవడంతో... ప్రభుత్వము అనుకున్న స్థాయిలో ఆదాయం రాకపోవడంతో... వర్షాకాలం ప్రారంభయ్య లోపే.. ఎక్కడ పనులు అక్కడ ఆగిపోయాయి....

**ఊహించని రీతిలో... టెండర్ పిలుపు**

గత ఏడాది పూడిక తీత పనుల్లో ఆలస్యం కావడంతో ఈసారి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా... 16 కోట్ల రూపాయల వ్యయంతో 7.76 లక్షల క్యూబిక్ మీటర్ల జఎంవ మట్టిని తీయాలని ప్రతిపాదనతో అనుభవిజ్ఞాన అనుభవజ్ఞుడైన కాంట్రాక్టర్లను నియమించారు. ప్రతిరోజు పూడికతీత పనులు ఎంతో వేగవంతంగా కొనసాగుతున్నాయి.

**ప్రభుత్వ స్థలాల గుర్తింపు**


గ్రేటర్ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను బల్దియా ఇన్చార్జి కమిషనర్ ,హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ ప్రభుత్వ



స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా.. వాటిని రక్షించాలని ధ్యేయంతో... గతంలో ఎక్కడైతే ప్రభుత్వ స్థలాల్లో ..గుట్టలను తొలగించి.. బొందలుగా ఏర్పడ్డ స్థలాలను నాలుగు ప్రాంతాలను గుర్తించారు.. అందులో భాగంగా అమ్మవారిపేట, శాయంపేటలోని చాకలి ఐలమ్మ భవన్ ప్రాంతం, న్యూ శాయంపేట లోని కందుల బండలో, సిద్దేశ్వర ఆలయం పక్కన లోతైన బొందలను పూడ్చేందుకు భద్రకాళిలోని మట్టిని అట్టి ప్రభుత్వ స్థలాల్లో డంపింగ్ చేసి చదును చేస్తున్నారు... ప్రభుత్వ స్థలాలు అన్యక్రాంతం కాకుండా వెని వెంటనే వాటికి ఫెన్సింగ్, బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు..

**మే15 లోగా పనులు పూర్తి చేయాలి కలెక్టర్ చాహత్ వాజ్పాయ్**

మే 15 కల్లా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ అధికారాలను ఆదేశించారు. హనుమకొండ లోని నాలుగు ప్రాంతాల్లో.. రానున్న రోజుల్లో ప్రభుత్వ ప్రాజెక్టులను అమలు చేసేందుకు ఎంతో అనువైన స్థలాలను గుర్తించడం... గతంలో గ్రానైట్ రాళ్ల ను తీయడం మూలంగా అవి నేడు మురికి గుంటలుగా, నాలాలుగా



మారిపోయాయని వాటిని రక్షించేందుకే మట్టిని అట్టి స్థలాల్లో డంపింగ్ చేయడం జరుగుతుందన్నారు.. శుక్రవారం ఇరిగేషన్ ఈ కిరణ్ కుమార్, డి ఈ మధుసూదన్ రెడ్డి, కూడా సిపిఓ అజిత్ రెడ్డి ఈఈ భీమరావు ఏఈ శ్యాం హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డిలతో కలిసి భద్రకాళి చెరువు పూడికతీత, అలాగే అమ్మవారిపేటలో ప్రభుత్వ స్థలం చేసే విధానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు.

**పూడిక కతీత పనులు సకాలంలో పూర్తి చేస్తాం**

కిరణ్ కుమార్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నీటి పారుదల శాఖ. భద్రకాళి పూడిక తీత పనులు ఎంతో వేగవంతంగా నడుస్తున్నాయని... 16 కోట్ల వ్యయంతో గుత్తే దారుకు పనులు అప్పగించడం జరిగిందని.. 7.76 లక్షల క్యూబిక్ మీటర్ల లోతు ఉన్న మట్టిని తరలించడానికి 10 నుండి 15 జెసిబి మిషన్లు, అలాగే 70 కి పైగా టిప్పర్లను వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజు 12 నుండి 15 వేలు క్యూబిక్ మీటర్ల లోతు మట్టిని తరలిస్తున్నట్లు, కలెక్టర్ సూచన మేరకు... మట్టి ఎక్కడ అన్యకాంతం కాకుండా... గుర్తించిన నాలుగు ప్రదేశాల్లో డంపింగ్ డంపింగ్ చేస్తున్నట్లు తెలిపారు.

## జీరా లో ఎమ్మెల్యే తలసాని పర్యటన



**సికింద్రాబాద్:**బస్తీ వాసుల అభీష్టం మేరకే కమిటీ హాల్ నిర్మాణం చేపడతామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. శుక్రవారం రాంగోపాల్ పేట డివిజన్ లోని జీరా బస్తీ, కాలనీలలో అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా జీరా గార్డెన్ సమీపంలో గల ఖాళీ స్థలాన్ని కమిటీ హాల్ నిర్మాణం కోసం పరిశీలించారు. బస్తీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 19 లక్షల రూపాయల వ్యయంతో కమిటీ హాల్ ను జీ ప్లస్ ఒన్ విధానంలో నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అనంతరం జీరా బస్తీలో ని శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి ఆలయాన్ని సందర్శించి పరిశీలించారు. వర్షాకాలంలో ఆలయం కురుస్తుందని, మరమ్మతులు చేపించాలని స్థానికులు ఎమ్మెల్యే ను కోరారు. స్పందించిన ఆయన వెంటనే ఆలయ మరమ్మతుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. తదనంతరం బస్తీలోని అధ్వాన్నంగా ఉన్న టాయిలెట్ లను పరిశీలించారు. తాము ఉపయోగించలేని పరిస్థితి లో ఉన్నాయని, నూతన టాయిలెట్స్ నిర్మించాలని కోరగా, వెంటనే నూతన టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అక్కడి నుండి గార్డెన్ కు చేరుకొని పరిశీలించారు. గార్డెన్ ను పచ్చదనంగా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. గార్డెన్ లోని పోచమ్మ అమ్మవారి ని దర్శించుకున్నారు. అనంతరం బాలాజీ జీరా బస్తీలో పర్యటించగా, ఒక నీటిట్యాంక్ నిర్మించాలని స్థానిక మహిళలు ఎమ్మెల్యే ను కోరారు. ట్యాంక్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. స్థానిక కమిటీ హాల్ శిథిలావస్థకు చేరిందని, నూతన భవనం నిర్మించాలని కోరగా, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతోనే జీరా ప్రాంతంలో పర్యటిస్తున్నట్లు స్థానిక ప్రజలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వివరించారు.

## ఢిల్లీ రాజకీయాల్లోకి నితీశ్ కుమార్..

### రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం



**న్యూఢిల్లీ ఏప్రిల్ 10:**బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో కీలక మలుపు తీసుకున్నారు. ఈరోజు ఆయన రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ పరిణామంతో ఆయన ఇక జాతీయ రాజకీయాలకే పరిమితం కానున్నట్లు స్పష్టమైంది. త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్లు నితీశ్ స్వయంగా వెల్లడించారు. ఈ ప్రమాణస్వీకారంతో నితీశ్ కుమార్ తన ఖాతాలో ఓ అరుదైన ఘనతను చేర్చుకున్నారు. రాష్ట్ర శాసనసభ, శాసనమండలి, లోక్‌సభ, రాజ్యసభ.. ఇలా నాలుగు చట్టసభల్లోనూ సభ్యుడిగా పనిచేసిన కొద్దిమంది నేతల జాబితాలో ఆయన చేరారు. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ఆయన గురువారమే ఢిల్లీకి చేరుకున్నారు. మార్చి 16న రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన నితీశ్, మార్చి 30న తన శాసనమండలి సభ్యత్వానికి (ఎమ్మెల్సీ) రాజీనామా చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఆయన ముఖ్యమంత్రి పదవి నుంచి కూడా తప్పుకోవాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ఢిల్లీలో నితీశ్ కుమార్ మాట్లాడుతూ.. “బిహార్‌లో చాలా పనులు చేశాను. ఇక ఇక్కడే (ఢిల్లీ) ఉండి సేవ చేయాలని భావిస్తున్నాను. మూడు నాలుగు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తాను. కొత్త ముఖ్యమంత్రి, మంత్రులు బాధ్యతలు చేపడతారు” అని స్పష్టం చేశారు. 2005 నవంబర్‌లో ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నితీశ్ కుమార్ అసెంబ్లీకి పోటీ చేయకుండా, శాసనమండలి సభ్యుడిగానే కొనసాగుతున్నారు. 2006 నుంచి వరుసగా నాలుగుసార్లు ఆయన ఎమ్మెల్సీగా పనిచేశారు. 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నితీశ్, ఆ తర్వాత లోక్‌సభ ఎంపీగా కూడా సేవలందించారు. తాజా పరిణామంతో బిహార్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలుకానున్నాయి.

## 16, 17 తేదీల్లో ఈవీఎంలు చెకింగ్

**ముంబై, ఏప్రిల్ 10:**దేశ ఎన్నికల చరిత్రలో తొలిసారిగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల తనిఖీ, పరిశీలించేందుకు బాంబే హైకోర్టు అనుమతి ఇచ్చింది. జస్టిస్ సోమశేఖర్ సుందరేశన్ ఈవీఎంల పరిశీలనకు ఆదేశాలను జారీ చేశారు. ఈ కేసులో పిటిషనర్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, మహారాష్ట్ర మాజీ మంత్రి నసీమ్ ఖాన్. ప్రతివాదిగా శివసేన ఎమ్మెల్యే దిలీప్ లాండే ఉన్నారు. 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ముంబై శివారు జిల్లాలోని చాందీవలి నుంచి దిలీప్ లాండే (ఏకనాథ్ షిండే వర్గం శివసేన) మాజీ మంత్రి నసీమ్ ఖాన్‌పై విజయం సాధించారు. ఈ ఎన్నికల అనంతరం లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈవీఎంల ట్యాంపరింగ్, ఓట్ల చోరీపై ఆరోపణలు చేశారు. బాంబే హైకోర్టులో జరిగిన విచారణలో భారత ఎన్నికల కమిషన్ తరపున లాయర్లు నైరా జేజీభాయ్, అరుణ్ పనిక్కర్, తన్మయ్ పవార్, వినయ్ నాయర్, ఆయుష్ యాదవ్ హాజరయ్యారు. ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలు చేసిన పిటిషనర్ తరపున ఓటింగ్ మేషిన్ల తనిఖీకి బాంబే హైకోర్టు అనుమతి ఇచ్చింది. భారత ఎన్నికల కమిషన్ 2 నెలల లోపు యంత్రాల పరిశీలనను పూర్తి చేయాలని కోర్టు ఆదేశాల్లో పేర్కొంది. భారత ఎన్నికల చరిత్రలో ఇప్పటివరకు ఎన్నికల తర్వాత అభ్యర్థులు, అధికారుల సమక్షంలో ఈవీఎంల తనిఖీ జరగలేదని.. ఇదే తొలిసారి అని నసీమ్ ఖాన్ పేర్కొన్నారు. హైకోర్టు తీర్పును ఆయన చారిత్రాత్మక ఆదేశం, ప్రజాస్వామ్యంలో అవసరమైన న్యాయపరమైన జోక్యంగా అభివర్ణించారు. ఏప్రిల్ 16, 17 తేదీల్లో ముంబైలో ఈవీఎం తయారీ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెంగళూరు) ద్వారా కేవలం డయాగ్నోస్టిక్ చెకింగ్ మాత్రమే నిర్వహించనున్నారని ముంబై సబర్బన్ జిల్లా డిప్యూటీ రిటర్నింగ్ ఆఫీసర్ అర్చన కదం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను తమ తమ నియోజకవర్గాల్లో ఈవీఎం, వీవీప్యాట్ (ఎవూాూ - ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్) యూనిట్ల పరిశీలించేందుకు డిమాండ్ చేయాలని కోరింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా (×.చీ.ఐ.×ూా) కూటమికి చెందిన సుమారు రెండు డజన్ల మంది అభ్యర్థులు ఈవీఎంల విశ్వసనీయతపై ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఏప్రిల్ 2024 నాటి తీర్పును ఉటంకిస్తూ.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని 5 శాతం ఈవీఎంల (కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీప్యాట్) “బర్న్డ్ మెమరీ/ మైక్రోకంట్రోలర్”ను ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత ఈవీఎం తయారీ కంపెనీల ఇంజనీర్ల టీమ్ చెక్ చేయాలని నసీమ్ ఖాన్ అన్నారు.

## ‘అన్నా.. నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని..’

### కేసీఆర్ ని కలిసిన సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి భావోద్వేగం.

**ఎర్రవెల్లి:**ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు ఘనస్వాగతం పలికారు. బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు తో ఎర్రవెల్లి నివాసంలో, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం నాడు మర్యాదపూర్వక భేటీ అయ్యారు. నివాసానికి చేరుకున్న జీవన్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డా. కె. సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు. జీవన్ రెడ్డి తో పాటు వచ్చిన వారిలో వారి కుమారులు, జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు తదితరులు ఉన్నారు.

# కారులో జీవన్ లొల్లి...



**కరీంనగర్, ఏప్రిల్ 10:**దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, ఆ పార్టీ సిద్ధాంతాలను నరనరాల్లో జీర్ణించుకున్న సీనియర్ నేత జీవన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. జగిత్యాల కోటలో కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించిన ఈ దిగ్గజ నేత, ఇప్పుడు ‘హస్తం’ వదిలి ‘కారు’ ఎక్కేందుకు సిద్ధమయ్యారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన అధికారికంగా గులాబీ తీర్థం పుచ్చుకోనుండటం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. జగిత్యాలలో తన రాజకీయ ప్రత్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడం జీవన్ రెడ్డికి ఏమాత్రం మింగుడుపడలేదు. కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న వారిని కాదని, గెలిచిన నేతలను చేర్చుకుంటూ ఓడిన మమ్మల్ని అవమానిస్తారా? అన్న ఆయన ఆవేదన పార్టీలోని పాత కాపుల పరిస్థితికి అద్దం పడుతోంది. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల తరుణంలో సంజయ్ కుమార్‌కు పార్టీలో అధిక ప్రాధాన్యత ఇవ్వడం జీవన్ రెడ్డిని తీవ్ర అసహనానికి గురిచేసింది. ఆత్మగౌరవం దెబ్బతిన్న చోట ఉండలేక, తన రాజకీయ భవిష్యత్తు కోసం ఆయన బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారు. బీఆర్ఎస్ అధిష్టానం జీవన్ రెడ్డికి అత్యున్నత స్థాయి గౌరవాన్ని ఇచ్చేందుకు సిద్ధమైంది. గతంలో కె.కేశవరావు నిర్వహించిన సెక్రటరీ జనరల్ పదవిని జీవన్ రెడ్డికి ఆఫర్ చేసినట్లు సమాచారం. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఆయనకు సంకేతాలిచ్చినట్లు తెలుస్తోంది. పార్టీలో కేసీఆర్, కేటీఆర్ తర్వాత అంతటి ప్రాధాన్యత ఉన్న ఈ పదవి ఇదే.! అయితే కొత్తగా వచ్చిన నేతకు ఇంతటి అత్యున్నత పదవి ఇవ్వడంపై బీఆర్ఎస్ లోని కొందరు సీనియర్లు పెదవి విరుస్తున్నట్టు తెలుస్తోంది. ఎంతో కాలంగా పార్టీని అంటిపెట్టుకుని ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలను కాదని, నిన్నటిదాకా తమను తీవ్రంగా విమర్శించిన నేతకు రెడ్ కార్పెట్ వేయడం ఏమిటనేది వాళ్ల ఆవేదన. జీవన్ రెడ్డి రాకతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆధిపత్య పోరు మొదలయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో గంగుల కమలాకర్ వంటి బలమైన నేతలు ఉండగా, ఇప్పుడు జీవన్ రెడ్డి చేరికతో నాయకత్వ సమీకరణాలు మారిపోనున్నాయి. జగిత్యాలలో నిన్నటి వరకు జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్ వర్గాలు వీధి పోరాటాలు చేసుకున్నాయి. ఇప్పుడు అకస్మాత్తుగా నాయకుడు మారడంతో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ఎవరి కింద పనిచేయాలో తెలియక గందరగోళంలో ఉన్నారు. సంజయ్ కుమార్ వైఖరికి వ్యతిరేకంగా జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్తుండటంతో, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు రెండు గ్రూపులుగా విడిపోయే ప్రమాదం ఉంది. ఇటీవలి ఎన్నికల్లో వరుసగా ఓటమి పాలవుతున్న జీవన్ రెడ్డిని చేర్చుకోవడం వల్ల పార్టీకి వచ్చే మైలేజీ ఎంత అనే చర్చ కూడా సాగుతోంది. జీవన్ రెడ్డికి గతంలో ఉన్నంత ప్రజాబలం లేదని, ఆయన కంటే యువనేతలను ప్రోత్సహించడం మేలని క్షేత్రస్థాయి క్యాడర్ అభిప్రాయపడుతోంది. గతంలో కేకే విషయంలో జరిగిన పరిణామాలను గుర్తు చేస్తూ కొందరు నేతలు అధిష్టానాన్ని హెచ్చరిస్తున్నారు. జీవన్ రెడ్డికి ఉన్న అపారమైన రాజకీయ అనుభవం, సభలో ఆయన వాగ్ధాటి పార్టీకి బలంగా మారుతుందని కేసీఆర్ భావిస్తున్నారు. ఏది ఏమైనా, జీవన్ రెడ్డి నిర్ణయం కరీంనగర్ జిల్లా గులాబీ తోటలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందో లేక వర్గ పోరు అనే ముళ్లను జల్లుతుందో వేచి చూడాలి.

# జీహెచ్ఎంసి అవినీతికి ముఖ్యమంత్రి బాధ్యుడు

**కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్:**జీహెచ్ఎంసీలో తీవ్రమైన అవినీతికి ముఖ్యమంత్రి బాధ్యులు. సీఎం తన అనుచరులకు నామినేషన్ పద్ధతిలో టెండర్లు కట్టబెడుతున్నడని జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏలో పనులన్నీ టెండర్ల ద్వారానే ఇవ్వాలి. టెండర్లు లేకుండా జీహెచ్ఎంసీలో 1,148 కోట్ల పనులు అప్పగించారు. జీహెచ్ఎంసీ లో కాంగ్రెస్ భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతోంది. వెంటనే నామినేషన్ల పద్ధతిని రద్దు చేసి కాంట్రాక్ట్ పద్ధతిలో టెండర్లు ఇవ్వాలని అమె అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించటం ఆపాలి. లేదంటే మీ అవినీతి పై ఈడీకి ఫిర్యాదు చేస్తాం. కాళేశ్వరం మరమ్మత్తులను కమీషన్ల కోసమే చేస్తున్నారు . కాళేశ్వరం ఫెయిల్ అయ్యిందని చెప్పేందుకు ఎనిమిదిన్నర లక్షల ఎకరాలు ఎండబెట్టిన కర్నోటక ప్రభుత్వం ఇది. మహిళ బిల్లుకు 2011 జనాభా లెక్కలు ప్రతిపాదిక అంటే మోసం చేయటమే. బీజేపీ మరోసారి తన బీసీ వ్యతిరేకతను చాటుకుంటోంది . ఎంపీ అర్వింద్ కు తెలివి లేదు. నా గురించి పిచ్చి పిచ్చిగా మాట్లాడితే ఊరుకునేది లేదు. జీహెచ్ఎంసీలో తీవ్రమైన అవినీతి జరుగుతోంది. జీహెచ్ఎంసీ ఏర్పడిన తర్వాత కచ్చితంగా కొన్ని మంచి మార్పులు జరిగాయి. కానీ ఇప్పటికి కూడా చినుకుపడితే ఎక్కడి కార్లు అక్కడే నిలిచి పోయే పరిస్థితి ఉంది. హైదరాబాద్ అభివృద్ధి కోసం అంటూ హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న 35 వేల కోట్ల రూపాయల ఫ్లాట్లను అమ్మారు. కానీ ఆ డబ్బులు మాత్రం హైదరాబాద్ నగర అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడలేదు. హెచ్ఎండీఏ లో ఒక ఆరు డిపార్ట్ మెంట్లు మాత్రమే ప్రధానంగా ఉన్నాయి. వాటిల్లోనే విజిలెన్స్, ప్లానింగ్ డిపార్ట్ మెంట్ ఉంటుంది. ఐతే మనం ఏదైనా టెండర్ ఇవ్వాలంటే గ్రామాల్లో సైతం 5 లక్షలు దాటితే టెండర్ రూపంలో ఇస్తాం. కానీ హెచ్ఎండీఏ పరిధిలో భారీఎత్తున నామినేషన్ రూపంలో కాంట్రాక్ట్ లు కట్టబెట్టారని అన్నారు. గత ప్రభుత్వం బీఆర్ఎస్ నాటి నుంచే ఈ పద్ధతి కొనసాగుతోంది. 2017 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ విధంగా 480 కోట్ల రూపాయలను కాంట్రాక్టర్లకు ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అదే మాదిరిగా 1148 కోట్లు పూర్తిగా నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్ట్ లు ఇచ్చారు. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. ఇది తెలంగాణ స్టేట్ ఫైనాన్షియల్ కోడ్ కు పూర్తిగా వ్యతిరేకం నామినేషన్ల పద్ధతిలో కాంట్రాక్ట్ లు ఇవ్వవద్దని 2023 లోనే వేసిన కమిటీ స్పష్టం చేసింది. ఆయన సరే ఈ ముఖ్యమంత్రి 1148 కోట్లు నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్ట్ ఇచ్చాడు. ఇన్ని వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. 50 కోట్లు దాటితే కచ్చితంగా టెండర్ పిలవాల్సిందే. టెండర్లు పిలవటం కారణంగా మళ్లీ సగం వరకు కూడా ప్రభుత్వానికే ఆదాయం వస్తుంది. హెచ్ఎండీఏ కు ముఖ్యమంత్రే ఛైర్మన్, మున్సిపల్ మంత్రి వైస్ ఛైర్మన్ ఉంటాడు. కానీ మన ఖర్మ కొద్దీ ఈ ముఖ్యమంత్రే నేనే రాజు, నేనే మంత్రి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడు. వీళ్ల ఏదైతే నామినేషన పద్ధతిలో టెండర్లు పిలిచారో ఆ డిపార్ట్ మెంట్ లో 6 వేల మంది పనిచేస్తున్నారు. వారికి 23 వేలకు పైగా జీతాలు ఇవ్వాల్సి ఉంటే 13, 500 లు మాత్రమే ఇస్తున్నారు. నర్సరీ డిపార్ట్ మెంట్ లో మొక్కలు నాటటానికి, పెంచటానికి, పంచటానికి మీరు చే సిన అవినీతి చిట్టా మా దగ్గర ఉంది. అవుట్ రింగ్ రోడ్ కు సంబంధించి ఒక కంపెనీ పై సిట్ వేశారు. కానీ ఆ సిట్ ఏమైందో తెలియదు. ముఖ్యమంత్రి తో సిట్టింగ్ ద్వారా ఆ సిట్ మాయమైందా? అవుటర్ రింగ్ రోడ్ ను అమ్ముకున్నట్లుగా తయారు చేశారు. అక్కడ మెయింటెనెన్స్ కోసం మొత్తం ఖర్చు ప్రభుత్వం నుంచే పెడుతున్నారు. అసలు అవుటర్ మీద అవుతున్న ప్రమాదాల గురించి ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. అక్కడ ఉండాల్సినంత మంది లేబర్లను కూడా పెట్టటం లేదు. ముఖ్యమంత్రి వద్ద సంచులు మోసే వ్యక్తి ఈ డిపార్ట్ మెంట్ కు వైస్ ఛైర్మన్ అన్నట్లు ఉన్నాడు. రియల్ ఎస్టేట్ సంస్థలను ఇప్పటికే హైడ్రా పేరుతో బెదిరించారు. స్క్వేర్ ఫీట్ కు 150 రూపాయల చొప్పున వారి వద్ద వసూలు చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ సంస్థలను బెదిరించటమనేది వెంటనే మానుకోవాలని హెచ్చరిస్తున్నాని అన్నారు.

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త...

**ఈ క్యాలెండర్ సంవత్సరం (2026) నుండి 2.1% డిఏ పెంపు**

**ఇంతకు ముందు 50.7% డిఏ ఉండగా, ఇపుడు దాన్ని 52.8% కి పెంపు**

**పెరిగిన డిఏ జనవరి 1, 2026 నుండి అమలు**



**హైదరాబాద్:**తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ యేడాది 2.1 శాతం డిఏ పెంచుతున్నట్లుప్రకటించింది. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ డీఏ లో పెంపు సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు శుభాకాంక్షలు. ఆర్టీసీ లో పెండింగ్ పనులు అభివృద్ధి కార్యక్రమాలపై పలు రీజియన్ లో ఆర్ ఎం లతో సమావేశాన్ని నిర్వహించి పెండింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించడం జరిగిందని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి ఉన్న ఏకైక పెండింగ్ డీఏ ను ప్రభుత్వం విడుదల చేసింది. జనవరి 2026 నుండి 2.1 శాతం పెరిగిన డీఏ అమలులోకి వచ్చింది... దీంతో సవరించిన డీఏ వల్ల 52.8 శాతానికి చేరింది. జనవరి నుండి ఇవ్వాల్సిన పెండింగ్ డీఏ లు భవిష్యత్ లో వచ్చే మూడు నెలలకు గాను ఒక్కో నెలలో విడుదల చేయడం జరుగుతుంది. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో మొదటి నుండి ఆర్టిసి సంస్థ పరిరక్షణ ,ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌల్యభం కేంద్రంగా పని చేస్తుంది. సంస్థకు ప్రధానంగా కార్మికుల సంక్షేమం పై వారికి సంబంధించిన ఆరోగ్య సంరక్షణ కు ఆసుపత్రి అప్గ్రేడేషన్ ,కారుణ్య నియామకాలు,దీర్ఘ కాలంగా రిమూవ్ అయిన వారిని త్రిమెన్ కమిటీ ద్వారా తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవడం ,కొత్త నియామకాలు చేపట్టి పని భారం తగ్గించడం ,కొత్త బస్సులు కొనుగోలు లాంటి అనేక కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న డీఏ 2.1 శాతం పెంచడం వల్ల గతంలో ఉన్న 50.7 శాతం నుండి 52.8 శాతానికి పెరిగింది. తెలంగాణ లో ఉన్న ప్రతి ఆర్టీసీ ఉద్యోగులందరికీ ఇది ఉపయోగపడుతుంది. తెలంగాణ లో లైఫ్ లైన్ గా ఉన్న ఆర్టీసీ నీ మరింత ప్రజల్లోకి తీసుకెళ్లలా కృషి చేయాలి. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

## పోలీస్ శాఖలో రూ.1.40 కోట్ల జీతాల కుంభకోణం

### ఒక పోలీసు ఉద్యోగి పై కేసు నమోదు


**కరీంనగర్:**పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మరణించిన సిబ్బంది పేర్లతో జీతాలు డ్రా చేస్తూ ప్రభుత్వ ధనాన్ని కాజేస్తున్న భారీ కుంభకోణాన్ని అధికారులు వెలికితీశారు. సుమారు రూ. 1,40,18,308 మేర నిధుల దుర్వినియోగం జరిగినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ విచారణలో తేలింది. గతంలో పే-సెక్షన్‌లో పనిచేసిన ఒక పోలీసు ఉద్యోగి మరణించిన ముగ్గురు కానిస్టేబుళ్ల ఎంప్లాయీ ఐడీలను ఉపయోగించి, ఐఎఫ్ఎమ్ఐఎస్ పోర్టల్‌లో ఇతరుల పేర్లను చేర్చారు. నిందితుడు ప్రైవేట్ బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు తెరిచి, తన వ్యక్తిగత మొబైల్ నంబర్లను అనుసంధానించడం ద్వారా 2022 నుండి 2026 వరకు ప్రభుత్వ జీతాల సొమ్మును అక్రమంగా పొందారు. అక్రమంగా వచ్చిన సొమ్ముతో పర్సనల్ లోన్లు పొందడమే కాకుండా, నగదును వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు బాధ్యుడైన పోలీసుఉద్యోగిపై కరీంనగర్ ×-టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు తెలిపారు. ఇంకా ఎవరెవరికి ఈ ఘటనతో సంబంధాలు ఉన్నాయని అంతర్గత విచారణ జరుపుతున్నామని, పూర్తి విచారణ జరిపి బాధ్యులైన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

## రాష్ట్రపతిని కలిసిన రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా



**హైదరాబాద్, ఏప్రిల్ 10:** తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము తో భేటీ అయ్యారు. తెలంగాణ గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తొలిసారి రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## జీవన్ రెడ్డి ఎమోషనల్ గా నిర్ణయం తీసుకున్నారు




**హైదరాబాద్:**జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడడం తొందర పాటు చర్య అని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అయన పార్టీ విడకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చివరి వరకు ప్రయత్నం చేశారు. తర్వాత విడతలో రాజ్యసభ ఇచ్చే ఆలోచన ముఖ్యమంత్రి ఉన్నాడు. ఓపికగా ఉండకూడ బీఆర్ఎస్ లో చేరి జీవన్ రెడ్డి ఎమోషనల్ గా నిర్ణయం తీసుకున్నారు. పార్టీ సీనియర్ నేతగా ఎంతో సేవ చేశాడు... పార్టీ వీడటం బాధాకరమనిఅన్నారు.

# బ్రిటిష్ పార్లమెంట్‌లో సత్కారం..

## తెలంగాణ చెస్ బాలప్రతిభ కొండా శ్రేయాన్ష్‌కు అరుదైన గౌరవం






**హైదరాబాద్, ఏప్రిల్ 10 అక్షర సవాల్:** ప్రపంచ చెస్ రికార్డు సాధించిన తెలంగాణ బాల ప్రతిభ కొండా శ్రేయాన్ష్ మురళీ కృష్ణ పటేల్‌కు మరో అరుదైన గౌరవం దక్కనుంది. త్వరలో లండన్‌లోని బ్రిటిష్ పార్లమెంట్‌లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన సత్కారం నిర్వహించి సర్టిఫికేట్ ప్రదానం చేయనున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాజీ రాజ్యసభ సభ్యులు కే.వి.పీ రామచంద్రరావు, తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల రాయ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చెస్ పోటీల్లో ప్రపంచ రికార్డు సాధించిన తన మనవడు శ్రేయాన్ష్‌ను వారికి పరిచయం చేశారు. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ కనబరిచి ప్రపంచస్థాయి గుర్తింపు పొందిన శ్రేయాన్ష్‌ను కాంగ్రెస్ అగ్రనేతలు ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి సురేఖ మాట్లాడుతూ, తెలంగాణ నుంచి ప్రపంచ చెస్ వేదికపై వెలుగొందుతున్న ఈ బాల ప్రతిభకు బ్రిటిష్ పార్లమెంట్ సత్కారం దక్కడం రాష్ట్రానికి గర్వకారణం అని పేర్కొన్నారు. నేతలు కూడా శ్రేయాన్ష్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆశీర్వదించారు. చిన్న వయసులోనే ప్రపంచ రికార్డు, ఇప్పుడు బ్రిటిష్ పార్లమెంట్ సత్కారం దక్కడం ద్వారా కొండా శ్రేయాన్ష్ పేరు అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రతిష్ఠను సంతరించుకుంది.

# హైటెన్షన్ వైరు తెగిపడి మంటలు

## - బొల్లికొండలో కలకలం




**నెక్కొండ, ఏప్రిల్ 10 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామంలో శుక్రవారం 11 కేవీ హైటెన్షన్ విద్యుత్ వైరు తెగిపడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి గ్రామంలో కలకలం రేపింది. గ్రామంలోని నివాస ప్రాంత సమీపంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సర్పంచ్ అరుణ-యాకు వెంటనే స్పందించి ట్యాంకర్ సహాయంతో మంటలను ఆర్పే చర్యలు చేపట్టారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించగా, వారు సంఘటన స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఉపశమనకరంగా నిలిచింది. ప్రమాదానికి కారణమైన విద్యుత్ లైన్ల నిర్వహణపై అధికారులు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఘటనాస్థలికి విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శి పెంటయ్య చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

# దేశానికి అన్నం పెట్టే రైతే రాజు

## - రైతునే రాజుగా చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యం
## - ఐకేపీ సెంటర్లో వడ్ల కొనుగోలుకు సహకరించాలి
## - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య

**మంగపేట, ఏప్రిల్ 10, అక్షర సవాల్:** దేశానికి అన్నం పెట్టే రైతే రాజు వరి పండించే రైతునే రాజుగా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు. మండలంలోని అఖినేపల్లి మల్లారం వివేక రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో వరి సాగు చేసే రైతన్న కు క్వింటా సన్న వడ్ల కు 500 రూపాయలు బోనస్ ఇస్తూ రైతులకు రెండు లక్షల రూపాయలు రైతు ఋణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అదేవిధంగా గత ప్రభుత్వంలో ధాన్యం అమ్మకాల సమయంలో ఒక్కో క్వింటాకు 8 నుండి 10 కేజీల తగ్గింపు




ఉండేది ఇప్పుడు అలాంటి తగ్గింపులు ఉండవు సాగు చేసిన రైతన్నలు ఐకెపి సెంటర్లకు సహకరించాలని దళారులను



నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైషల్ హుసన్ జిల్లా మేనేజర్ కృష్ణవేణి మంగపేట మండల తహసీల్దార్ తోట రవీందర్ మండల ప్రజా పరిషత్ అధికారి బద్రు నాయక్ స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి వ్యవసాయ అధికారి చేరాలు ఏఈఓ భావన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఎఫ్ పి ఓ సెంటర్ ఇంచార్జి నాసిరెడ్డి సంబశివారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గూడూరు నియోజకవర్గ సాధన కోసం 'ఛలో మానుకోట' పిలుపు




**గూడూరు, ఏప్రిల్ 10 అక్షర సవాల్: మహబూబాబాద్** జిల్లా గూడూరు మండలాన్ని ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గూడూరు నియోజకవర్గ సాధన జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 13న 'ఛలో మానుకోట' కార్యక్రమానికి పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా ఉన్న గూడూరు ప్రజల ఆకాంక్షను నెరవేర్చే దిశగా ఈ ఉద్యమం కీలకమని జేఏసీ నేతలు పేర్కొన్నారు. గూడూరు ప్రాంత అభివృద్ధి, స్వయంపాలన సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మానుకోట (మహబూబాబాద్) జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విజ్ఞాపన పత్రాన్ని సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 13, సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. గూడూరు నియోజకవర్గ పరిధిలోకి వచ్చే గ్రామాల ప్రజలు, యువకులు, మేధావులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా గూడూరు అభివృద్ధి కోసం ఒక్కటవుదామని పిలుపునిస్తూ, "మన గూడూరు - మన నియోజకవర్గం" అనే నినాదంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

# నందనాయక్ తండా అంగడి వేలం జోరు...

## 18.90 లక్షల ఆదాయం గ్రామాభివృద్ధికి బలం



**గీసుగొండ, ఏప్రిల్ 10 అక్షర సవాల్:** గీసుగొండ మండల పరిధిలోని నందనాయక్ తండా గ్రామ పంచాయతీ అంగడి వేలం ప్రక్రియ శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. స్థానిక సర్పంచ్ భూక్యా వీరేందర్ అధ్యక్షతన, మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్ సమక్షంలో నిర్వహించిన ఈ వేలం గ్రామంలో చర్చనీయాంశమైంది. ఈ ఏడాది అంగడి వేలం ద్వారా గ్రామ పంచాయతీకి ?18,90,116 (పద్దెనిమిది లక్షల తొంభై వేల నూట పదహారు రూపాయలు) ఆదాయం సమకూరింది. మొత్తం 7 వారాల కాలానికి నిర్వహించిన ఈ వేలంలో 5 మంది సభ్యులు డీడీలు సమర్పించి పాల్గొన్నారు. వేలం నిబంధనల ప్రకారం ?2 లక్షలను డిపాజిట్ ధరగా నిర్ణయించగా, పోటాపోటీగా సాగిన బిడ్డింగ్‌లో కొంద్ర మాధవరావు అత్యధిక పాట పాడి అంగడిని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు లావణ్య, మురళి, అఖిల, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ, వేలం ద్వారా వచ్చిన ఆదాయాన్ని గ్రామ అభివృద్ధి పనులకు వినియోగిస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీకి భారీ ఆదాయం రావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# అంగన్వాడీ సేవల్లో డిజిటల్ విప్లవం

## టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ.. కుటుంబాల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**గీసుగొండ, ఏప్రిల్ 10 అక్షర సవాల్:** అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులకు మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం గీసుగొండ మండలం కొనయమాకుల రైతు వేదికలో సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారదతో కలిసి ఎమ్మెల్యే మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాలు మహిళలు, చిన్నారులకు కీలక సేవల కేంద్రాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారులతో సమన్వయం, సమాచారం వేగంగా చేరవేయడం వంటి అంశాల్లో మొబైల్ ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ







విద్య అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. టెక్నాలజీ వినియోగంతో అంగన్వాడీ సేవలు మరింత సమర్థవంతంగా మారి, క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం సులభమవుతుందని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణను డిజిటలైజ్ చేసి విధి నిర్వహణలో వేగం పెంచడమే కాకుండా, సేవల పారదర్శకతను కూడా పెంపొందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా అంగన్వాడీ వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమీన్‌పేటలో చలివేంద్రం ప్రారంభం




**నెక్కొండ, ఏప్రిల్ 10 అక్షర సవాల్:** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అమీన్‌పేట గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ డెక్క ఎల్లయ్య చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రయాణికులు, గ్రామస్తులు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకుని దాహం తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిలుపూరి దయాకర్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, వార్డు సభ్యులు షేక్ లాలు, నకిరకంటి అరుణ, గై స్వప్న, పసులాది అశోక్, జంగా కృష్ణవేణి, సలుగు సుప్రియ, డెక్క భాస్కర్‌తో పాటు గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు అంకితభావంతో పనిచేయాలి..

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల, ఏప్రిల్ 10 అక్షర సవాల్:** గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సర్పంచులు అంకితభావంతో పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ఎండాకాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు మండలాల పరిధిలోని సర్పంచులు, అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన సర్పంచులు ప్రజలతో సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో రహదారులు, పారిశుద్ధ్యం, వీధి



దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు, బోరు బావుల మరమ్మతులు, పైప్‌లైన్ లీకేజీల నివారణ, అవసరమైన చోట తాత్కాలిక నీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేస్తేనే అభివృద్ధి ఫలితాలు స్పష్టంగా కనిపిస్తాయని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశం గ్రామాల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుపై స్పష్టమైన కార్యాచరణకు దోహదపడనుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# కేసీఆర్ వెంట... రెండు సార్లు కేసీఆర్ పై పోటీ..



**హైదరాబాద్, ఏప్రిల్ 10:**తెలంగాణ రాజకీయాల్లో జీవన్ రెడ్డిది ఓ ప్రత్యేక శైలి. 1983లో మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచినా ఇంకా సొంత నియోజకవర్గానికి మాత్రమే అంటిపెట్టుకుని ఉన్న అరుదైన నేత. అంతే కాదు ఏ కేసీఆర్‌పై రెండు సార్లు పోటీ చేసారో ఇప్పుడు అదే కేసీఆర్ పార్టీలోకి వెళుతుండటం ఆసక్తికర పరిణామం. ఒకప్పుడు ఎవరినైతే ఓడించడానికి తన సర్వశక్తులూ ఒడ్డారో, నేడు అదే నాయకుడి వెనుక నడవడానికి సిద్ధపడ్డారు. జగిత్యాల ప్రజల తలలో నాలుకగా మెదిలి, కాంగ్రెస్ కోటను కాపాడిన తాటిపర్తి జీవన్ రెడ్డి, నేడు గులాబీ కండువా కప్పుకోవడం వెనుక రాజకీయ అవసరాలకు మించిన ఆత్మగౌరవం, అసంతృప్తి దాగి ఉన్నాయి.తెలుగు రాష్ట్రాల రాజకీయాలు తెలిసిన ఎవరికైనా జీవన్ రెడ్డి పేరు సుపరిచితం. నేటి ధిగ్గజనేతలు కేసీఆర్, చంద్రబాబు సమకాలికుడే కాదు, 1983లోనే ఎమ్మెల్యే.. యువ మంత్రి, ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. పలు పర్యాయాలు ఓడిపోయినప్పటికీ కాంగ్రెస్ గడ్డుకాలంలో చాలా సందర్భాల్లో జీవన్ రెడ్డి గెలిచి తన ప్రత్యేకత చాటుకున్నారు. అంతే కాదు తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న వేళ కేసీఆర్ సెంటిమెంటును కొనసాగించేందుకు రాజీనామాలు, ఉపఎన్నికల ఎత్తుగడలు వేసేవారు అలా 2006, 2008 కరీంనగర్ లోక్‌సభ ఉపఎన్నికల్లో కేసీఆర్ పై కాంగ్రెస్ తరఫున పోటీకి నిలిచారు. మొదటిసారి రెండు లక్షల ఓట్లతో కేసీఆర్ గెలిచినా.. 2008లో మాత్రం వైఎస్ సహకారంతో జీవన్ రెడ్డి కేసీఆర్ కు ముచ్చెమటలు పట్టించారు. కరీంనగర్ లో తనకు ఎదురు లేదనుకున్న గులాబీ నేతను దాదాపు ఓటమి అంచులదాకా నెట్టి కేవలం 15వేల మెజారిటీ మాత్రమే ఇచ్చారు. కానీ, కాలక్రమేణా పరిస్థితులు మారాయి. నేడు అదే కేసీఆర్ నాయకత్వాన్ని కీర్తిస్తూ, "ప్రజలు కోరిన దానికంటే ఎక్కువే చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్" అని జీవన్ రెడ్డి కీర్తించే దాకా పరిణామాలు మారాయి. శత్రువు నుంచి మిత్రుడిగా మారిన ఈ ప్రస్థానం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.జీవన్ రెడ్డి అంటే సంప్రదాయ రాజకీయ నాయకత్వానికి ఉదాహరణ. ఆయన ఇల్లు, ఆఫీసు చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. ఆధునిక కార్పొరేట్ రాజకీయాల హంగులు ఆయన దరిచేరలేదు. ఆయన ఆఫీసు డెస్కు దశాబ్దాల నాటి పాత శైలిలో ఉంటుంది. అత్యంత సాధారణంగా ఉండే ఆ గదిలోనే వేల మందిని ప్రతిరోజూ కలుస్తుంటారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసినా ఆయన జీవనశైలి మారలేదు. కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే 'ఓపెన్ డోర్' పాలసీ ఆయనది. గల్ఫ్ బాధితులైనా, స్థానిక పేదలైనా ఆయన వద్దకు వెళ్లి కష్టాలు తీర్చమని అడుగుతారు. ఇంటికి వచ్చిన వారికి పప్పు, పచ్చిపులుసు, మామిడికాయ తొక్కుతో 'సింపుల్ లంగర్' దశాబ్దాలుగా వడ్డిస్తున్నారు. వైఎస్ హయాంలో అత్యధిక సీఎం రిలీఫ్ ఫండ్ సాధించుకున్న నేత కూడా జీవన్ రెడ్డి గారే. కాంగ్రెస్ నాయకులకు ఢిల్లీ పర్యటనలు, 10 జనపథ్ అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు సర్వసాధారణం. కానీ, జీవన్ రెడ్డి శైలి వేరు. ఆయన ఎన్నడూ పదవుల కోసం ఢిల్లీ వీధుల్లో లాబీయింగ్ చేయలేదు. తనకు పదవి రావాలన్నా, పోవాలన్నా అది తన పనితీరు మీద ఆధారపడాలే తప్ప హైకమాండ్ ప్రదక్షిణల వల్ల కాదన్నది ఆయన నమ్మకం. తన నియోజకవర్గమే ఢిల్లీ, ప్రజలే హైకమాండ్ అన్నట్లుగా సాగుతారు. ఇప్పుడు రేవంత్ తో వైరం కూడా ఆ ఆత్మగౌరవ ప్రతిష్టతోనే వచ్చిందని చెబుతారు. 42 ఏళ్ల పాటు పార్టీతో నడిచి నేడు వీడటానికి జీవన్ రెడ్డి చెప్పిన కారణాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేశాయి. "తెలంగాణ ప్రజలు మార్పు కోసం ఆశపడి ఓటేశారు, కానీ నేడు నిరాశకు గురవుతున్నారు" అని ఆయన చేసిన విమర్శలు చాలా ఘాటైనవి. ఫిరాయింపుల రాజకీయాలను ప్రోత్సహించడం, సీనియర్లకు గౌరవం ఇవ్వకపోవడం వంటి అంశాలు ఆయన ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయి. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు 2014లో ఒంటరి పోరాటం చేసి గెలిచిన తనకు, నేడు సొంత పార్టీలోనే గుర్తింపు కరువైందన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జీవన్ రెడ్డిని కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించింది. 2018లో ఓడిపోతే ఎమ్మెల్సీని చేసింది. అంతకు ముందు కాంగ్రెస్ హయాంలో మంత్రిని చేసింది. మొత్తం 14 సార్లు జీవన్ రెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది. బుజ్జగించేందుకు జాతీయ నేతలు, పీసీసీ అధ్యక్షులతో సహ అందరూ ఆయన ఇంటికి వెళ్లి కాంగ్రెస్ లో కొనసాగాలని కోరారు. కేవలం ఒకరితో ఆభిజాత్యానికి పోయి తల్లిలాంటి పార్టీని వీడటం సరికాదని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ లాంటి కుటుంబ పార్టీలోకి వెళ్తే కేసీఆర్ ప్రేమలు ఎప్పటికీ ఉండవని హెచ్చరిస్తున్నారు.జగిత్యాల గడ్డపై తనకంటూ ఒక ముద్ర వేసుకున్న జీవన్ రెడ్డి, ఇప్పుడు కేసీఆర్ గూటికి చేరబోతున్న నేపథ్యంలో.. ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు మారతాయా. రాజకీయం అంటే కేవలం అధికారమే కాదు, ఆత్మగౌరవంతో కూడిన ప్రయాణం అని జీవన్ రెడ్డి చెప్పకనే చెబుతున్నారు. బిఆర్ఎస్‌లో ఆయన ప్రస్థానం ఎలా సాగుతుందో.. తన కోడలికి రాజకీయ వారసత్వం అప్పగించి వానప్రస్తంలోకి జారుకుంటారో చూడాలి!

# పొంచి ఉన్న తాగు నీటి సంక్షోభం

- మొదటి పేజీ తరువాయి

ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. అందుకే నీటివృధాను అరికట్టాలని జలమండలి అధికారులు ఎప్పటికప్పుడు నగర ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. గతంలో మే నెలలో కొంత నీటి ఎద్దడి ఉండేది. ఈసారి మార్చి నెల నుంచే ప్రారంభమయింది. నీరు వృధా చేసినా, తాగు నీటితో వాహనాలు శుభ్రంచేసినా జరిమానా విధిస్తామని జలమండలి అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు కూడా జలమండలి అధికారులతో సహకరించాల్సి ఉంది. మరొకవైపు భూగర్భ జలాలు ఎండిపోవడంతో నగరంలో అనేకచోట్ల బోర్లు ఎండిపోయాయి. చుక్క నీరు కూడా బోరు నుంచి రాకపోవడంతో ట్యాంకర్లకు వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.నాగార్జునసాగర్ ప్రాజెక్టులో కేవలం 176.06 టీఎంసీలుమాత్రమే ఉన్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో 43.75 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. దాదాపు డెడ్ స్టోరేజికి ప్రాజెక్టులు చేరుకున్నాయి. శ్రీరాం సాగర్ ప్రాజెక్టులో 28.83 టీఎంసీలు, నిజాం సాగర్ లో 9 టీఎంసీలు, జూరాలలో 9.66 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. కృష్ణా, గోదావరి నదుల్లో కూడా నీరు లేకపోవడంతో ఇక రానున్నకాలంలో హైదరాబాద్ కు తీవ్రమైన నీటి సంక్షోభం పొంచి ఉందన్న హెచ్చరికలు వినపడుతున్నాయి. ఎగువ రాష్ట్రాల్లో వానలు పడితేనే ఏమైనా నీరు వచ్చి జలాశయాలకు చేరుతుంది. కానీ ఇప్పుడు ఆసమస్య లేదు. మరొకవైపు వచ్చే ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవుతాయని భారత వాతావరణ శాఖ చేసిన హెచ్చరికలు కూడా పరిస్థితి తీవ్రతకు మరింత అద్దంపడుతుంది. మొత్తం మీద చుక్కనీటిని వృధా చేయకుండా ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరుతున్నారు.

## తెలంగాణలో 2 లక్షల
# రేషన్ కార్డుల రద్దు

- మొదటి పేజీ తరువాయి

సంబంధించి రహస్య ఆడిట్ నిర్వహించగా అందులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైదరాబాద్‌లోనే ఏకంగా 2 లక్షల మంది అనర్హులు రేషన్ కార్డులు కలిగి ఉన్నారని తేలింది.పాన్ కార్డు, గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ) నంబర్లను రేషన్ కార్డు డేటాతో విజిలెన్స్ అధికారులు లింక్ చేయగా.. కీలక విషయాలు బయటపడినట్లు తెలుస్తోంది. ఒక్క హైదరాబాద్ నగరంలోనే దాదాపు 2 లక్షల మంది ఆదాయపు పన్ను (ఇన్‌కం ట్యాక్స్) చెల్లించే వారు రేషన్ కార్డులను పొందినట్లు వెల్లడైంది. దీనికి సంబంధించి ఇప్పటికే 80 శాతం వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఐటీ పన్ను చెల్లించేవారు, ప్రభుత్వ ఉద్యోగుల రేషన్ కార్డులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాఫ్ట్‌వేర్‌తో విజిలెన్స్ అధికారులు గుర్తించడం గమనార్హం.మరోవైపు.. అనర్హులుగా




తేలిన వారి రేషన్ కార్డులను రద్దు చేయడంపై ఇప్పుడు అధికారులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే కేవలం రేషన్ కార్డులను రద్దు చేయడం మాత్రమే కాకుండా వారు పొందిన సబ్సిడీని కూడా తిరిగి వసూలు చేసేలా చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు కూడా రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకు రేషన్ కార్డులు పొందిన అనర్హుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత భారీగా రేషన్ కార్డులను జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోల్చితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో 15 లక్షల కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవలె గణాంకాలు విడుదల చేసింది. ప్రస్తుతం తెలంగాణలో 17,348 రేషన్ దుకాణాలు ఉండగా.. వాటి నుంచి నెలకు 1.05 కోట్ల రేషన్ కార్డు దారులకు సరుకులు తీసుకుంటున్నట్లు కేంద్రం తెలిపింది. వీటిలో 99,36,073 ఫుడ్ సెక్యూరిటీ కార్డులు కాగా.. మరో 5,66,660 అంత్యోదయ అన్న యోజన కార్డులు ఉన్నాయని పేర్కొంది. 5146 అన్నపూర్ణ కార్డులు కూడా ఉన్నట్లు కేంద్రం స్పష్టం చేసింది

# గులాబీలో అంతర్మధనం...

- మొదటి పేజీ తరువాయి

కమ్యూనిస్టు పార్టీని కూడా వదిలిపెట్టలేదు. నాడు ఈ పరిణామాన్ని గులాబీ పార్టీ రాజకీయ పునరేకీకరణ అని చెప్పింది. అంతేకాదు 2018 లో జరిగిన ఎన్నికల్లోను ఇతర పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను తన పార్టీలో చేర్చుకుంది గులాబీ పార్టీ. పైగా వారికి మంత్రి పదవులు కూడా ఇచ్చింది.. నాడు కూడా కేసీఆర్ దానిని రాజకీయ పునరేకికరణ అని చెప్పారు.అప్పుడు ఇతర పార్టీలకు సంబంధించిన ఎమ్మెల్యేలు గులాబీ పార్టీలో చేరుతున్నప్పుడు.. రకరకాల విమర్శలు వచ్చాయి. నాడు అధికారం ఉంది కాబట్టి వాటిని కేసీఆర్ తొక్కిపెట్టారు. ఒరిజినల్ తెలంగాణ కాకుండా.. బంగారు తెలంగాణ బ్యాచ్ హవా పెరిగిపోయిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అయినప్పటికీ వాటిని కెసిఆర్ పట్టించుకోలేదు. పైగా సొంత మీడియాలో రాజకీయ పునరేకీకరణ అనే కోణంలో కథనాలు రాయించారు. అప్పట్లో కెసిఆర్ మీడియా మీద ఉక్కు పాదం మోపడంతో.. తెలంగాణలో ప్రశ్నించే గొంతుక లేకుండా పోయింది.2023 లో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత గతంలో తనకు ఎదురైన అనుభవానికి గట్టి రివెంజ్ తీర్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావించారు. అందులో భాగంగానే గులాబీ పార్టీలో గెలిచిన కొంతమంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. దీనిని బిఆర్ఎస్ నేతలు విమర్శించారు. సుప్రీంకోర్టు దాకా వెళ్లారు. అనేక సందర్భాల్లో విచారణ పూర్తయిన తర్వాత సుప్రీంకోర్టు ఈ అంశాన్ని స్పీకర్




దృష్టికి తీసుకెళ్లింది. స్పీకర్ ఎలాగూ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాబట్టి.. ఆ పార్టీకి అనుకూలంగానే నిర్ణయం తీసుకున్నారు. మొత్తంగా గులాబీ పార్టీ ఈ వ్యవహారంలో ఏదో చేయబోయి.. తనే విమర్శల పాలైంది.అటు కాంగ్రెస్ పార్టీ.. ఇటు భారత రాష్ట్ర సమితి ఇప్పుడు తెలంగాణలో ఒక రకమైన ఒత్తిడి వాతావరణాన్ని ఎదుర్కొంటున్నాయి.. భారత రాష్ట్ర సమితి జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని చేర్చుకుంది. ఇది ఎల్ రమణలాంటి వాళ్లకు నచ్చడం లేదు. పైగా వచ్చే ఎన్నికల్లో జీవన్ రెడ్డికి టికెట్ ఇస్తామని గులాబీ పార్టీ పెద్దలనుంచి హామీ లభించినట్లు తెలుస్తోంది. అదే జరిగితే రమణ రాజకీయ భవిష్యత్తు మొత్తం నాశనమైనట్టే. అందువల్లే ఆయన జీవన్ రెడ్డి రాక పట్ల అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. మిగతా భారత రాష్ట్ర సమితి నాయకులు కూడా ఇదే ధోరణిలో ఉన్నట్టు సమాచారం. ఒకవేళ జీవన్ రెడ్డి కి ఒక టికెట్ ఇస్తే.. రమణ తన రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వేరే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు కనిపిస్తోంది. కేవలం జగిత్యాలలోనే కాకుండా.. ఇంకా కొన్ని నియోజకవర్గాలలో భారత రాష్ట్ర సమితి ఆపరేషన్ ఆకర్ష కు తెర లేపినట్టు తెలుస్తోంది. అయితే అక్కడ ఉన్న గులాబీ పార్టీ నేతలు అంతర్మథనంలో పడుతున్నారని.. తమ రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా వేరే నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని వార్తలు వస్తున్నాయి.ఇక అధికార కాంగ్రెస్ పార్టీలో కూడా పరిస్థితి ఏమంత గొప్పగా లేదు. రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిని ఆశిస్తున్నారు. అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ పార్టీని కడిగిపారేస్తున్నారు. ఎమ్మెల్సీ విజయశాంతి కూడా ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారు. తన సేవలను పార్టీ వాడుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల శాసన మండలి లో విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ వ్యవహార శైలి సక్రమంగా లేదని.. ప్రభుత్వంలో కూడా సానుకూల దృక్పథం కనిపించడం లేదని మండిపడ్డారు. ఇంకా కొంతమంది నేతలు కూడా ప్రభుత్వ తీరు పట్ల ఆగ్రహంతో ఉన్నారు. మొత్తంగా చూస్తే అటు బిటి బ్యాచ్.. ఇటు వలస బ్యాచ్.. వల్ల రెండు ప్రధాన పార్టీలు శిరోభారాన్ని ఎదుర్కొంటున్నాయి. అయితే ఈ భారం ఎంతవరకు సాగుతుంది.. వచ్చే ఎన్నికల్లో ఎటువంటి ప్రభావాన్ని చూపిస్తుంది.. ఈ ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## 2028 నాటికి జిల్లాల పునరవ్యవస్థీకరణ...

- మొదటి పేజీ తరువాయి



నాటికి కొత్త జిల్లాల సెంటిమెంట్, ప్రజల ఆకాంక్షలను తమకు అనుకూలంగా మార్చుకోవచ్చునేది రాజకీయ వ్యూహం.కేవలం జిల్లాల సరిహద్దుల మార్పు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో జరగబోయే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను కూడా దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ అడుగులు వేస్తున్నట్లు సమాచారం. జిల్లా కేంద్రానికి, నియోజకవర్గ కేంద్రానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గించడం ద్వారా అభివృద్ధి ఫలాలు క్షేత్ర స్థాయికి వేగంగా చేరుతాయని ప్రభుత్వం వాదిస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాల సెంటిమెంట్‌ను గౌరవిస్తూనే, పరిపాలనలో వస్తున్న ఇబ్బందులను తొలగించడం ద్వారా ఓటర్లను ఆకట్టుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. జిల్లాల పునర్విభజన అనేది ఎప్పుడూ ఒక డబుల్ ఎడ్జ్ స్వార్డ్ (రెండంచుల కత్తి) లాంటిదే. ఒక ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించినప్పుడు వచ్చే మైలేజీ కంటే, కీలకమైన ప్రాంతాలను పక్క జిల్లాల్లో కలిపినప్పుడు వచ్చే వ్యతిరేకత ఎక్కువగా ఉంటుంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈసారి అనాలోచితంగా కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టి, అఖిలపక్ష సమావేశాల ద్వారా ఏకాభిప్రాయం సాధించాలని చూస్తోంది. ఏది ఏమైనా, 2028 నాటికి తెలంగాణ రాజకీయ చిత్రపటం మరోసారి మారడం ఖాయంగా కనిపిస్తోంది.

## మహిళా బిల్లుకు రండి... ఏకగ్రీవం చేద్దాం

- మొదటి పేజీ తరువాయి



వారి సాధికారత కోసం నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. మెరుగైన విద్య, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, ఆర్థిక సహాయం అందించడం వల్ల ఆర్థిక, సామాజిక జీవితంలో మహిళల భాగస్వామ్యానికి పునాదులు మరింత బలపడ్డాయని ఆయన అన్నారు. సమాజంలో మహిళల పాత్రకు అనుగుణంగా రాజకీయాలు, శాసనసభలలో వారి భాగస్వామ్యం లేకపోవడం దురదృష్టకరమని ప్రధానమంత్రిభావితరాల కోసం మహిళా రిజర్వేషన్ బిల్లు అన్నారు మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధించాలంటే మాతృశక్తిని, నారీశక్తిని పూర్తిస్థాయిలో పటిష్ఠం చేయాలని మోదీ వీడియో సందేశం జారీ చేశారు. ప్రజాస్వామ్యం కాలక్రమేణా మరింత సమ్మిళితం అవుతుందని ఇలాంటి సందర్భాలు చాటిచెబుతాయన్నారు. ఇది సాధారణ శాసన ప్రక్రియ కాదన్నారు. దేశంలో కోట్లమంది మహిళల ఆకాంక్షలకు ప్రతిరూపమని అన్నారు. "కమిటీలు ఏర్పాటు చేశారు, బిల్లు ముసాయిదాలు ప్రవేశపెట్టారు కానీ అవి ఎన్నడూ కార్యరూపం దాల్చలేదు," అని ప్రధాని మోదీ అన్నారు. "కానీ శాసనసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలనే విస్తృత ఏకాభిప్రాయం అలాగే నిలిచి ఉంది. సెప్టెంబర్ 2023లో, పార్లమెంట్ అదే ఏకాభిప్రాయ స్ఫూర్తితో నారీ శక్తి వందన అధినియమ్‌ను ఆమోదించింది. నేను దానిని నా జీవితంలోని అత్యంత ప్రత్యేకమైన సందర్భాలలో ఒకటిగా భావిస్తాను." అని ప్రధానమంత్రి తన వీడియో సందేశంలో పేర్కొన్నారు.ఇదిలావుంటే, 2023లో కూడా పార్లమెంట్ ఉభయసభలు మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాయి. లోక్‌సభ స్థానాల సంఖ్యను 543 నుంచి 816కి పెంచి, వాటిలో 273 స్థానాలను మహిళలకు కేటాయించడానికి వీలుగా మహిళా రిజర్వేషన్ చట్టంలో మార్పులు చేస్తున్నారు. 2011 జనాభా ఆధారంగా మహిళకు రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రం రాజ్యాంగ సవరణ బిల్లును తెస్తోంది. బిల్లులో కొన్ని మార్పులు చేయాలని విపక్షాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఓబీసీ , ముస్లిం, ఎస్సీ,ఎస్టీ వర్గాల మహిళలకు కోటా కల్పించాలని కోరుతున్నాయి.మహిళా రిజర్వేషన్ బిల్లు కోసంపై కాంగ్రెస్ పార్టీ కూడా కీలక చర్చలు జరుపుతోంది. మరో వైపు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్‌పై చర్చిస్తారు.

## సైడ్ పార్టీని పట్టుకున్న కవిత వ్యూహం ఏంటి..?

- మొదటి పేజీ తరువాయి

ఉండదని కవిత భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి జోలికి వెళ్లకుండా, తన రాజకీయ భవిష్యత్తు కోసం మరో మార్గాన్ని ఎంచుకున్నారు. అదే కారు పార్టీని కంగారు పెట్టడం. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎన్నో ప్రాజెక్టులు, పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ.. కుటుంబ పాలన, అవినీతి ఆరోపణలు ఆ పార్టీని దెబ్బతీశాయి. గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర పరాజయాన్ని మూట గట్టుకుంది. ఇప్పుడు బీఆర్ఎస్‌లో నాయకత్వ లేమి, అంతర్గత కలహాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం కావడం, కేటీఆర్–హరీష్ రావు మధ్య విభేదాల వాదనలు వినిపిస్తుండడంతో ఆ పార్టీ క్యాడర్ అయోమయంలో ఉంది. ఈ అనిశ్చిత వాతావరణమే తనకు అనుకూలమని కవిత అంచనా వేస్తున్నారు.ఓటు బ్యాంకు బీఆర్ఎస్ పార్టీకి క్షేత్ర స్థాయిలో ఇప్పటికీ బలమైన కేడర్ ఉంది. ఆ కేడర్ ఇప్పుడు నిరుత్సాహంలో ఉండడంతో, వారిని తన వైపు తిప్పుకోవాలన్నది కవిత పక్కా ప్లాన్. బీజేపీకి నాయకులు ఉన్నా క్షేత్ర స్థాయి ఓటు బ్యాంకు తక్కువగా ఉండడంతో, ఆమె దృష్టి అంతా బీఆర్ఎస్ కేడర్‌పైనే ఉంది. 'కారు'లోని అసంతృప్త నేతలను, నాయకత్వం కోసం వెతుకుతున్న కార్యకర్తలను చేరదీయడం ద్వారా తన కొత్త పార్టీని బలోపేతం చేసుకోవాలని వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరన్నది జగమెరిగిన సత్యం. నిన్నటి వరకు అదే పార్టీలో ఉండి, ఇప్పుడు అదే పార్టీ ఓటు బ్యాంకును కొల్లగొట్టాలని చూడడం రాజకీయ చదరంగంలో ఒక భాగమే. కవిత వేస్తున్న ఈ 'రివర్స్ వ్యూహం' ఎంత వరకు ఫలమిస్తుంది..? కేసీఆర్ నిర్మించిన కోటలో ఆమె చీలిక తీసుకురాగలదా? అన్నది ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఈ నెల 25న కవిత ప్రకటించబోయే జెండా, అజెండాలో బీఆర్ఎస్ పార్టీకి సంబంధించి ఎలాంటి అంశాలు ఉంటాయన్నది కీలకం. కాంగ్రెస్‌ను కాదని బీఆర్ఎస్‌ను టార్గెట్ చేయడం ద్వారా ఆమె తెలంగాణ రాజకీయ చిత్రపటాన్ని మార్చాలని చూస్తున్నారు. ఒకవేళ బీఆర్ఎస్ కేడర్ ఆమె వైపు మొగ్గు చూపితే, రాష్ట్రంలో విపక్ష హోదా కోసం సరికొత్త పోరాటం మొదలవుతుంది. ఏదేమైనా కవిత వేస్తున్న ఈ ఎత్తుగడలు గులాబీ శ్రేణుల్లో మాత్రం గుబులు పుట్టిస్తున్నాయి.

## విమానయాన సంస్థలకు గుడ్ న్యూస్

**ముంబై, ఏప్రిల్ 10:**పశ్చిమాసియాలో అమెరికా -- ఇరాన్ మధ్య రగులుతున్న యుద్ధ వాతావరణం, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న దేశీయ విమానయాన సంస్థలకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. విమానాల నిర్వహణ భారాన్ని తగ్గించే దిశగా అత్యవసర ఉపశమన చర్యలు చేపట్టింది.దేశవ్యాప్తంగా ఉన్న అన్ని విమానాశ్రయాల్లో విమానాల ల్యాండింగ్, పార్కింగ్ ఛార్జీలను రాబోయే మూడు నెలల పాటు 25 శాతం మేర తగ్గిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ సవరించిన (తగ్గించిన) ఛార్జీలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేస్తూ భారత విమానాశ్రయాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.అదనపు భారం: ఇరాన్ ఉద్రిక్తతలకు తోడు, పాకిస్థాన్ గగనతలం మూసివేత కారణంగా దేశీయ విమానాలు చాలా కాలంగా లాంగ్ రూట్‌లో (సుదూర మార్గంలో) ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో ఆయా సంస్థలకు ఇంధన, నిర్వహణ ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి.నష్టాల్లో దిగ్గజాలు: ఈ విపత్కర పరిస్థితుల వల్ల దేశంలోని అతిపెద్ద ఎయిర్‌లైన్స్ అయిన ఇండిగో, ఎయిరిండియాలకు అత్యధిక నష్టం వాటిల్లుతోంది. దీంతో ఎయిర్‌పోర్టులు విధించే అదనపు ఛార్జీల నుంచి కొంతైనా ఉపశమనం కల్పించాలని ఆ రెండు సంస్థలు ఇటీవల ప్రభుత్వాన్ని గట్టిగా కోరాయి.

# పిల్లలు టూత్‌పేస్ట్ మింగేస్తున్నారా!



మీ పిల్లలు బ్రష్ చేసేటప్పుడు పేస్ట్‌ను మింగేస్తున్నారా? అయితే ఇది మీకు చేదు వార్తే.. మనం మామూలుగా తీసుకునే ఈ చిన్న విషయం, మీ పిల్లల మేధోశక్తిని తగ్గించడమే కాకుండా.. వారి ఎముకలను కూడా బలహీనపరుస్తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. చిన్న పిల్లలకు బ్రష్ చేయించడం అనేది తల్లులకు ఒక పెద్ద యుద్ధం లాంటిదే. రంగురంగుల ప్యాకింగ్‌లు, తీపి రుచులతో వచ్చే టూత్‌పేస్ట్‌లను చూసి పిల్లలు వాటిని మింగేయడానికి ఆసక్తి చూపిస్తుంటారు. ఏదో ఒకసారి పొరపాటున మింగితే పర్వాలేదు కానీ ఇది అలవాటుగా మారితే మాత్రం వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. టూత్‌పేస్ట్‌లలో దంతాల రక్షణ కోసం వాడే ఫ్లోరైడ్, పరిమితికి మించితే విషతుల్యంగా మారుతుంది. దీర్ఘకాలం పాటు పేస్ట్‌ను మింగే అలవాటు ఉన్న పిల్లల్లో ఈ ఫ్లోరైడ్ ఎముకల్లోనూ శరీరంలోని ఇతర అవయవాల్లోనూ పేరుకుపోతుంది. దీనివల్ల రెండు ప్రధాన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. స్కెలిటల్ ఫ్లోరోసిస్: ఇది మరింత ప్రమాదకరమైనది. ఎముకలు పెళుసుగా మారి, చిన్న దెబ్బలకే విరిగిపోయే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో కీళ్ల నొప్పులకు ఇది దారితీస్తుంది. ఇటీవలి పరిశోధనల్లో తేలిన మరో షాకింగ్ విషయం ఏమిటంటే.. శరీరంలో ఫ్లోరైడ్ స్థాయిలు అధికమైతే పిల్లల మేధోశక్తి తగ్గే అవకాశం ఉంది. మెదడు ఎదుగుదలపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు బ్రష్ చేసేటప్పుడు పేస్ట్ పరిమాణం విషయంలో తల్లిదండ్రులు ఈ నియమాలు తప్పక పాటించాలి.. 3 ఏళ్లలోపు పిల్లలకు: కేవలం ఒక బియ్యపు గింజంత పరిమాణం మాత్రమే. 3 నుండి 6 ఏళ్ల పిల్లలకు: ఒక బఠాణీ గింజంత మాత్రమే వాడాలి. మౌత్ ఫ్రెష్‌నర్లు: అత్యవసరమైతే తప్ప చిన్న పిల్లలకు మౌత్ వాష్‌లు లేదా ఫ్రెష్‌నర్లు వాడకపోవడమే మంచిది. ఫ్లోరైడ్ రహిత పేస్టు: చిన్న పిల్లలకు ప్రారంభంలో ఫ్లోరైడ్ ఫ్రీ టూత్‌పేస్ట్‌లను అలవాటు చేయడం ఉత్తమం. పర్యవేక్షణ: పిల్లలు బ్రష్ చేస్తున్నంత సేపు వారిపై నిఘా ఉంచాలి. పేస్ట్‌ను ఉమ్మివేయడం వారికి నేర్పించాలి. తియ్యని రుచులకు దూరంగా: మరీ ఎక్కువ తీపి లేదా ఫ్రూట్ ఫ్లేవర్స్ ఉన్న పేస్ట్‌ల కంటే తక్కువ రుచి ఉన్న వాటిని ఎంచుకుంటే వారు తినడానికి ఇష్టపడరు. కూర్చుని కాకుండా: పిల్లలకు బ్రష్ చేయించేటప్పుడు వారి తల కొంచెం ముందుకు వంగి ఉండేలా చూస్తే పేస్ట్ లోపలికి వెళ్లే అవకాశం తగ్గుతుంది. పిల్లల చిరునవ్వు ఎంత ముఖ్యమో, వారి ఆరోగ్యం అంతకంటే ముఖ్యం. పేస్ట్ రుచిగా ఉందని వారు తింటుంటే ముచ్చటపడకుండా, దానివల్ల కలిగే అనర్థాలను గుర్తించి జాగ్రత్తపడండి.

# మజ్జిగ తాగితే మంచిదా!



పెరుగు, మజ్జిగ... దాదాపు ఒకే రకమైన పోషకాలను కలిగి ఉంటాయి. అయినప్పటికీ, ఈ రెండింటిలో ఏది మంచిది అనే సందేహం చాలా మందికి కలుగుతుంది. కేవలం పెరుగుకు నీళ్ళు కలపడం ద్వారా దానిని మజ్జిగగా మార్చవచ్చు. కానీ అలా చేయడం వల్ల పెరుగు గుణాలు కూడా మారుతాయా? సమాధానం అవును. వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరచడానికి పెరుగు, మజ్జిగ రెండూ మంచివే అయినప్పటికీ, వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఏది ఉత్తమమో చూద్దాం. ఎండలు మండిపోతున్న వేళ మన ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం చాలా అవసరం. వేసవిలో చల్లదనం కోసం అందరూ పెరుగు లేదా మజ్జిగను ఆశ్రయిస్తారు. అయితే ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుందో తప్పక తెలుసుకోవాలి. పెరుగు , మజ్జిగ రెండూ పాల ఆధారిత ఉత్పత్తులే. ఒకే కూర్పును కలిగి ఉంటాయి. దాదాపు ఒకే రకమైన పోషకాలను కలిగి ఉంటాయి. అయినప్పటికీ, ఈ రెండింటిలో ఏది మంచిది అనే సందేహం చాలా మందికి కలుగుతుంది. కేవలం పెరుగుకు నీళ్ళు కలపడం ద్వారా దానిని మజ్జిగగా మార్చవచ్చు. కానీ అలా చేయడం వల్ల పెరుగు గుణాలు కూడా మారుతాయా? సమాధానం అవును. 1. హైడ్రేషన్: మజ్జిగలో దాదాపు 90 శాతం నీరు ఉంటుంది. ఎండల వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గినప్పుడు మజ్జిగ తాగడం వల్ల తక్షణమే శక్తి వస్తుంది. పెరుగు చిక్కగా ఉండటం వల్ల అది శరీరానికి నీటిని అందించడంలో మజ్జిగ అంత ప్రభావవంతంగా ఉండదు. 2. జీర్ణక్రియ : పెరుగు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఇది కొన్నిసార్లు వేసవిలో కడుపులో భారాన్ని కలిగిస్తుంది. మజ్జిగ తేలికగా జీర్ణం కావడమే కాకుండా, మనం తిన్న ఆహారం త్వరగా అరగడానికి సహాయపడుతుంది. మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి, అల్లం కలిపితే జీర్ణశక్తి రెట్టింపు అవుతుంది. 3. శరీర ఉష్ణోగ్రత: ఆయుర్వేదం ప్రకారం, పెరుగు స్వభావరీత్యా కొంత వేడిని కలిగిస్తుంది. కానీ దానిని చిలికి మజ్జిగలా మార్చినప్పుడు అది శీతలీకరణ ప్రభావాన్ని ఇస్తుంది. అందుకే వేసవిలో పెరుగు కంటే మజ్జిగ తాగడం వల్ల శరీరం చల్లబడుతుంది. 4. బరువు నియంత్రణ: పెరుగులో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు లేదా క్యాలరీలను తగ్గించుకోవాలనుకునే వారు మజ్జిగను ఎంచుకోవడం ఉత్తమం. ఇందులో ప్రోటీన్లు ఉన్నప్పటికీ క్యాలరీలు చాలా తక్కువ. 5. పోషక విలువలు: ఎముకల బలానికి, దంతాల ఆరోగ్యానికి అవసరమైన క్యాల్షియం పెరుగులో పుష్కలంగా ఉంటుంది. మీకు క్యాల్షియం లోపం ఉంటే పెరుగు మంచిది. కానీ ఎండల నుండి ఉపశమనం కావాలంటే మాత్రం మజ్జిగనే మేలు. మొత్తానికి వేసవిలో మజ్జిగ సంపూర్ణ పానీయం. అయితే మీరు పెరుగు తినాలనుకుంటే మధ్యాహ్నం సమయంలో తీసుకోవడం మంచిది, రాత్రిపూట పెరుగు తినడం వల్ల శ్లేష్మం పెరిగే అవకాశం ఉంది. ప్రతిరోజూ కనీసం రెండు గ్లాసుల పలచని మజ్జిగ తాగడం వల్ల మీ ఆరోగ్యం పదిలంగా ఉంటుంది.

# పుదీనా చట్నీతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు..



ఖబీటతినిజీ అష్ట్రబీబినివఎ ఃవనివటతిబిబ: వేసవిలో పుదీనా శరీరాన్ని చల్లబరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అడాప్టోజెన్ గుణాలు కలిగిన పుదీనా.. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్-సి, ఫైబర్‌తో నిండి ఉంటుంది. పేగు ఆరోగ్యాన్ని కాపాడటానికి పుదీనా చట్నీని తినమని, పుదీనా పానీయాలు తాగమని ఆరోగ్య నిపుణులు సూచిస్తారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల నుండి మన శరీరాన్ని రక్షించుకోవడానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పుదీనా (ఓతినిబి ఒవజీలవబ) అద్భుతంగా పనిచేస్తుంది. ఈ కాలంలో ఏది పడితే అది తినడం ఆరోగ్యానికి హానికరం కావచ్చు. అందుకే పుదీనాతో చేసే వంటకాలు, ముఖ్యంగా పుదీనా చట్నీని తీసుకోవడం వల్ల ఆరోగ్యం, చల్లదనం లభిస్తాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అలాగే పుదీనా పానీయాలు వేసవిలో మన శరీరానికి ఉపశమనం కలిగిస్తాయి. పుదీనా ఆకుల్లో అడాప్టోజెన్ గుణాలు ఉంటాయి. ఇవి వేసవిలో శరీరాన్ని చల్లబరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పుదీనాలోని శీతలీకరణ శక్తి శరీరంలోని వేడిని తగ్గించడంలో సహాయపడుతుంది. వేసవిలో చల్లగా ఉండటానికి చాలామంది చల్లటి పదార్థాలను ఆశ్రయిస్తారు. కానీ అవి కొన్నిసార్లు ఆరోగ్యానికి హానికరంగా మారవచ్చు. అలాంటి సందర్భాల్లో, రుచి, ఆరోగ్యం రెండింటినీ పుదీనా వంటకాలు, పానీయాలు అందిస్తాయి. ఆహారపు రుచిని పెంచే పుదీనా చట్నీని వేసవిలో ఎక్కువగా తినమని ఆరోగ్య నిపుణులు ప్రత్యేకంగా సిఫార్సు చేస్తారు. ఇది కేవలం రుచి కోసమే కాకుండా, కడుపు ఆరోగ్యానికి కూడా మంచిదని నమ్ముతారు. పుదీనా చట్నీ కడుపు ఆరోగ్యానికి ప్రయోజనకరమైన ఔషధంగా పరిగణించబడుతుంది. ఇది శరీరాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వేసవిలో జీర్ణక్రియ, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పుదీనాలో సహజసిద్ధంగా యాంటీఆక్సిడెంట్లు, విటమిన్-సి, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పిప్పర్ మెంట్ లోని శీతలీకరణ శక్తి పేగు ఆరోగ్యాన్ని శాంతపరచడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, దీనిలోని యాంటీ-బాక్టీరియల్, యాంటీ-సెప్టిక్ లక్షణాలు పేగు సూక్ష్మజీవులను ఆరోగ్యంగా ఉంచడంలో తోడ్పడతాయి. పుదీనా చట్నీలో విటమిన్-సి, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఈ సాంప్రదాయ చట్నీ తయారీలో ఉపయోగించే మూలికలు, సుగంధ ద్రవ్యాల మిశ్రమం పేగు ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. ఇంట్లో పుదీనా చట్నీని తయారు చేసుకోవడం చాలా సులభం. ముందుగా పుదీనా ఆకులను శుభ్రంగా కడిగి నీటిలో నానబెట్టి, ఆపై వడకట్టి బాగా కడగాలి. ఆ తర్వాత ఒక బ్లెండర్ తీసుకుని అందులో పుదీనా ఆకులు, మూడు వెల్లుల్లి రెబ్బలు, ఒక అంగుళం అల్లం, రెండు పచ్చిమిర్చి వేసి మెత్తగా పేస్ట్ చేయాలి. చాట్ మసాలాతో పాటు ఉప్పు, ఎండుమిర్చి, నిమ్మరసం జోడించి మళ్లీ బ్లెండ్ చేసి తాజా చట్నీని ఆస్వాదించండి. వేసవిలో ఈ చట్నీని ఫ్రిడ్జ్‌లో నిల్వ చేసి చాలా రోజుల వరకు ఉపయోగించుకోవచ్చు.

# మామిడి పండ్లు ఇలా తింటే ఆస్పత్రికి పరుగెత్తాల్సిందే!



వేసవిలో మాత్రమే దొరికే మామిడి పండ్లు ఎంత తినాలి? ఒక రోజులో ఎన్ని మామిడి పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిది? మామిడిని సరైన పద్ధతిలో ఎలా తినాలి అనే సందేహాలు మనలో చాలా మందికి ఉంటాయి. మామిడి పండ్లు రుచిగా ఉండటమే కాకుండా వాటిలో విటమిన్లు ఎ, సి, అనేక ఇతర పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. అయితే మామిడి పండ్లు అందరికీ మేలు.. వేసవి ప్రారంభమైంది. పండ్ల రారాజు మామిడి. వేసవిలో మాత్రమే దొరికే మామిడి పండ్లు ఎంత తినాలి? ఒక రోజులో ఎన్ని మామిడి పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిది? మామిడిని సరైన పద్ధతిలో ఎలా తినాలి అనే సందేహాలు మనలో చాలా మందికి ఉంటాయి. మామిడి పండ్లు రుచిగా ఉండటమే కాకుండా వాటిలో విటమిన్లు ఎ, సి, అనేక ఇతర పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. అయితే మామిడి పండ్లు అందరికీ మేలు చేయవు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మామిడి పండ్లు తినడం ప్రమాదకరం. మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తుంటే మామిడి పండ్లు కాస్త మితంగా తినాలి. మామిడి పండ్లలో కేలరీలు అధికంగా ఉంటాయి. ఒక మధ్యస్థ పరిమాణపు మామిడి పండు సుమారు 150 నుంచి 200 కేలరీలను అందిస్తుంది. దీనివల్ల బరువు పెరగవచ్చు. మామిడి పండ్లలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మంచిదని భావిస్తారు. అయితే, మామిడి పండ్లను ఎక్కువగా తినడం వల్ల విరేచనాలు లేదా గ్యాస్ రావచ్చు. తరచుగా కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారు మామిడి పండ్లను పరిమితంగా తినాలి. మామిడి తొక్క లేదా దానిలోని కొన్ని పదార్థాల వల్ల కొంతమందికి చర్మం దురద, దద్దుర్లు, కళ్ళు ఎర్రబడటం వంటి అలెర్జీ ప్రతిచర్యలు కలుగుతాయి. అలాంటి వారు జాగ్రత్తగా ఉండాలి. మామిడిని అధికంగా తినడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరగవచ్చు. దీనివల్ల కీళ్లనొప్పులతో బాధపడే రోగులలో నొప్పి పెరగవచ్చు. మామిడి పండ్లను తినడానికి ముందు కనీసం 1-2 గంటల పాటు నీటిలో నానబెట్టాలి. దీనివల్ల వాటిలోని రసాయనక ప్రతిచర్యలు తగ్గుతాయి. రాత్రి పడుకునే ముందు మామిడి పండ్లు తినడం మానుకోవాలి. ఎందుకంటే దీనివల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మామిడి పండ్లలో తగినంత సహజ చక్కెర ఉంటుంది కాబట్టి వీటిని తినేటప్పుడు వాటికి చక్కెర కలపడం అంత మంచిదికాదు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు రోజుకు ఒక మధ్యస్థ పరిమాణంలో ఉన్న మామిడి పండు తింటే సరిపోతుంది. ఒకవేళ మీరు మామిడి పండ్ల ముక్కలు తింటుంటే రోజుకు ఒక చిన్న గిన్నెడు మామిడి పండ్లు తింటే సరిపోతాయి.

# వేసవిలో ముక్కు నుండి రక్తం కారుతోందా?



వేసవి కాలం వచ్చిందంటే చాలు.. ఎండలతో పాటు రకరకాల ఆరోగ్య సమస్యలు మనల్ని చుట్టుముడతాయి. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల మన శరీరంలో కూడా వేడి పెరుగుతుంది. ఈ క్రమంలో చాలా మంది ఎదుర్కొనే ఒక సాధారణ సమస్య 'ముక్కు నుండి రక్తం కారడం' (ఔనీబవఎశ్రీవవట). అకస్మాత్తుగా ముక్కు నుండి రక్తం రావడం చూసి ఎవరైనా భయపడటం సహజం. ఎండాకాలంలో డీహైడ్రేషన్ సమస్య ఎంత సహజమో ఇది కూడా అంతే కామన్. ఇతర నమ్మకాలతో దీనికి సంబంధం లేదు. ఇది పూర్తిగా వాతావరణ మార్పులు శరీర స్థితిపై ఆధారపడి ఉంటుంది. ముక్కు లోపలి పొర చాలా సున్నితంగా ఉంటుంది. పొడి గాలి: వేసవిలో గాలిలో తేమ తగ్గిపోయి, వేడి మరియు పొడి గాలి వీస్తుంది. దీనివల్ల ముక్కు లోపలి సున్నితమైన రక్తనాళాలు ఎండిపోయి చిట్లిపోతాయి. శరీర ఉష్ణోగ్రత: బయట ఉష్ణోగ్రత పెరిగినప్పుడు శరీరంలో కూడా వేడి పెరిగి రక్తనాళాలపై ఒత్తిడి పడుతుంది. ఇతర కారణాలు: అలర్జీలు, సైనస్ ఇన్ఫెక్షన్లు, ముక్కులో వేలు పెట్టుకోవడం లేదా గట్టిగా తుమ్మడం వల్ల కూడా రక్తస్రావం జరగవచ్చు. అధిక రక్తపోటు ఉన్నవారిలో కూడా ఈ సమస్య కనిపిస్తుంది. నిటారుగా కూర్చోండి: పడుకోవడం కంటే నిటారుగా కూర్చోవడం మంచిది. తలను కొద్దిగా ముందుకు వంచండి (వెనక్కి వంచకూడదు). ముక్కును నొక్కండి: బొటనవేలు, చూపుడు వేలుతో ముక్కులోని మెత్తని భాగాన్ని 10 నుండి 15 నిమిషాల పాటు గట్టిగా నొక్కి పట్టుకోండి. ఐస్ ప్యాక్: ముక్కు పైన లేదా నుదుటిపై ఐస్ ముక్కలు లేదా చల్లటి పట్టీని ఉంచండి. ఇది రక్తనాళాలను సంకోచింపజేసి రక్తస్రావాన్ని ఆపుతుంది.




## ఒంటికన్ను రాక్షసుడితో మెగా పోరాటం?

అగ్ర హీరో చిరంజీవి నుంచి రానున్న 'విశ్వంభర' సినిమా గురించి ఓ ఆసక్తికరమైన విషయం వెలుగు చూసింది. సోషియో ఫాంటసీ అద్భుతంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఒంటికన్ను రాక్షసుడితో చిరంజీవి చేసే యుద్ధం హైలైట్‌గా ఉంటుందట. ఈ యాక్షన్ ఎపిసోడ్‌ని హాలీవుడ్ స్థాయిలో రూపొందించారని ఇన్‌సైడ్ టాక్. ఈ సినిమాలోని ప్రధాన ఆకర్షణలో ఈ ఎపిసోడ్ ఒకటని తెలుస్తున్నది. నిజానికి ఈ సినిమా ఈ సమ్మర్‌లోనే విడుదల కావాలి. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం సమ్మర్ రేస్ నుంచి కూడా ఈ సినిమా తప్పుకున్నదని తెలుస్తున్నది. సీజీ వర్క్ బ్యాలన్స్ ఉండటం వల్ల ఇంకాస్త ఆలస్యం అయ్యే అవకాశం ఉందని సమాచారం. త్రిష కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి మల్లిడి వశిష్ట దర్శకుడు. సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, నిర్మాణం: యూవీ క్రియేషన్స్.

## నన్ను, నా హీరోయిన్‌ను దారుణంగా ట్రోల్స్ చేస్తున్నారు

విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ చిత్రం 'ఓఎఐ'. ప్రదీప్ రంగనాథన్, కృతీ శెట్టి జంటగా నటించిన ఈ మూవీ ఏప్రిల్ 10 న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అవుతున్నది. ఇక విడుదల సమయం దగ్గర పడుతున్న క్రమంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు చిత్ర బృందం. ఈ క్రమంలోనే ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా విఘ్నేశ్ శివన్ ప్రొఫెనల్ లైఫ్‌తో పాటు పర్సనల్ లైఫ్‌పై కూడా ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'టాప్ లీగ్ డైరెక్టర్‌గా, ప్రతి హీరోకు ఫస్ట్ ఆప్షన్‌గా మారడం నా అతి పెద్ద కల. దాని కోసం నేను నా 100% ఎఫర్ట్ పెడుతున్నాను. మ్యూజిక్ విషయంలో అనిరుధ్ రవిచందర్ అందరికీ ఫస్ట్ ఛాయిస్ అయినట్టు, హీరోయిన్ విషయంలో నయనతారా టాప్‌లో ఉన్నట్టు, డైరెక్టర్స్‌లో ఎస్ఎస్ రాజమౌళి, ప్రశాంత్ నీల్, సందీప్ రెడ్డి వంగా లాంటి వారు తమ పీక్‌లో ఉన్నట్టు ఒక రోజు నేను కూడా ఆ స్థాయికి చేరుకుంటానని నమ్మకం ఉంది' అని తెలిపారు. అలాగే పర్సనల్ లైఫ్‌పై మాట్లాడుతూ.. 'మన పర్సనల్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తే ఏం వస్తుందని కొందరు ప్రశ్నిస్తుంటారు.





## ఆ హీరోయిన్‌పై వస్తున్న వార్తలపై క్లారిటీ ఇచ్చిన అనిల్ రావిపూడి

వరుస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా దూసుకుపోతున్నాడు అనిల్ రావిపూడి. దీంతో ఆయన నుంచి వచ్చే సినిమాల కోసం ఆడియన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఈ ఇయర్ మెగాస్టార్ చిరంజీవి మన శంకర వర ప్రసాద్ గారు చిత్రంతో ప్రేక్షకులను పలకరించిన ఈయన.. ఇప్పుడు మల్టీ స్టారర్ తెరకెక్కించే పనిలో ఉన్నాడు. ఈ మేరకు విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా ఒక క్లీన్, టిపికల్ అనిల్ ఎంటర్‌టైన్మెంట్‌ను సిద్ధం చేస్తున్నాడు. ఈ కలయికలో సినిమా ప్రకటించినప్పటి నుంచే ఈ ప్రాజెక్టుపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. అంతే కాకుండా ఇందులో నటించే హీరోయిన్స్‌పై ఏదో ఒక న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతూనే ఉంది. ఇందులో భాగంగానే కళ్యాణ్ రామ్ సరసన యంగ్ బ్యూటీ కృతీ శెట్టి హీరోయిన్‌గా నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. తాజాగా ఓఎఐ ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఈ డైరెక్టర్ కృతీ శెట్టిని ఉద్దేశించి మాట్లాడుతూ.. 'త్వరలో మనం సెట్‌లో కలుద్దాం. ఎలాగో దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇవ్వా?ల్సిన అవసరం లేదు. ఇప్పటికే మనవాళ్లు రాసేశారు' అంటూ చెప్పుకొచ్చాడు. అంటే అనిల్ ప్రాజెక్టులో కృతి భాగం అయినట్లు చెప్పకనే చెప్పేశాడు మన డైరెక్టర్.

## సారా అర్జున్ ఎమోషనల్ పోస్ట్

ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని కలెక్షన్స్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తుంది. మార్చి 19న విడుదలైన ఈ చిత్రం తాజాగా భారత బాక్సాఫీస్ వద్ద ?1000 కోట్లు వసూలు చేసిన తొలి బాలీవుడ్ చిత్రంగా చరిత్ర సృష్టించింది. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో రణ్‌వీర్ సింగ్, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇక ఈ సినిమాపై సక్సెస్‌పై తాజాగా సారా అర్జున్ ఎమోషనల్ నోట్ షేర్ చేసింది. 'నేను ఆదిత్య సార్‌ను మొదటిసారి కలిసినప్పుడు, ఆయన కళ్లలో ఒక ప్రత్యేకమైన మెరుపు కనిపించింది. ఆయన సినిమా కోసం ఏదో అద్భుతం చేస్తారని నాకు అర్థమైంది. ఈ ప్రయాణంలోని ప్రతి అడుగులో నేను ఆ అద్భుతాన్ని గ్రహిస్తూనే ఉన్నాను. అలాగే.. ఈ ప్రయాణంలో మనమందరం గమనించని శక్తులు, ఫ్రేమ్ బయట నిలబడిన అసంఖ్యాకమైన వ్యక్తులు ఈ సక్సెస్‌కు ఒక కారణం. దీంతో పాటు ఈ నౌకకు సారథి అయిన ఆదిత్య ధర్, ఆయన దర్శకత్వ బృందానికి, ఈ కలను ఇంత అద్భుతంగా తెరపైకి తీసుకురావడానికి అవిశ్రాంతంగా పనిచేసిన వారికి, మేము వెలుగులో నిలబడటానికి తుఫానులను తట్టుకున్న నిర్మాతలకు, నిర్మాణ బృందానికి అందరికి ఈ సక్సెస్ అంకితం. ఇంతటి ఆదరణ ఇస్తున్న ప్రేక్షకులకు ప్రత్యేక ధన్యవాదాలు' అంటూ తెలిపింది సారా.



## ఇకపై సింగిల్‌గానే ఉంటా!

ప్రేమ, పెళ్లి విషయాల్లో తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేస్తుంటుంది అగ్ర కథానాయిక శృతిహాసన్. గతంలో డూడుల్ ఆర్టిస్టు శంతను హజారికాతో సుదీర్ఘ ప్రేమాయణం నడిపిందీ భామ. వారిద్దరూ పెళ్లిపీటలెక్కబోతున్నారనే వార్తలు కూడా వచ్చాయి. అయితే అనంతర పరిణామాల్లో ఈ జంట విడిపోయారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నటనపై దృష్టి పెట్టింది శృతిహాసన్. సెలెక్టివ్‌గా సినిమాల్ని ఎంచుకుంటున్నది. తాజా ఇంటర్వ్యూలో ఆమె తన బ్రేకప్ స్టోరీని పంచుకుంది. తాను ఇప్పటివరకు ఆరుసార్లు విఫల ప్రేమ అనుభవాల్ని చవిచూశానని, వాటివల్ల మానసిక సంఘర్షణకు లోనయ్యానని చెప్పింది. ప్రస్తుతం సినిమాలే ప్రపంచంగా ప్రశాంత జీవితం గడుపుతున్నానని, ఇక మీదట తాను ఒంటరిగానే ఉంటానని శృతిహాసన్ తెలిపింది. ప్రస్తుతం ఆమె మాటలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.





## ఆ హీరోను చూస్తే.. నాకు చాలా అసూయగా ఉండేది

కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొని తోటి నటుడు ప్రశాంత్ ఎదుగుదలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నేను ఇటీవల ఆంధ్రప్రదేశ్ వెళ్లాను. అక్కడ ఒక చిన్న పల్లెటూరిలో 'యూత్' మూవీ పోస్టర్ చూశాను. ఒక తమిళ సినిమాకు తెలుగులో కూడా ఇంతటి ఆదరణ లభించడం, అక్కడి యువత ఆ చిత్రాన్ని అంతలా ఓన్ చేసుకోవడం చూసి నాకు చాలా గర్వంగా అనిపించింది. దీనికి జీవీ ఒక ముఖ్య ఆధారం. మన సినిమాలు భాషా సరిహద్దులు దాటి వెళ్లడం నిజంగా గొప్ప విషయం" అని సంతోషం వ్యక్తం చేశారు. అదే సమయంలో ఒకప్పటి స్టార్ హీరో ప్రశాంత్ గురించి విశాల్ తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. "నిజం చెప్పాలంటే, అప్పట్లో నాకు ప్రశాంత్ అంటే చాలా అసూయగా ఉండేది. మా చుట్టూ ఉన్న అమ్మాయిలందరూ అతన్ని ఒక రేంజ్‌లో ఆరాధించేవారు. అతనికి ఉన్న ఫాలోయింగ్ చూసి ముచ్చటగా అనిపించేది. అప్పట్లో ప్రశాంత్‌కు వరుసగా అవకాశాలు వచ్చేవి, పైగా ఆయన వరుసగా సిల్వర్ జూబ్లీ ఘనవిజయం సాధించిన చిత్రాలను అందించారు" అని విశాల్ పేర్కొన్నారు. తన సినీ ప్రయాణం గురించి చెబుతూ.. "ప్రశాంత్ చూడటానికి చాలా అందంగా ఉండేవాడు, అందుకే అతనికి త్వరగా అవకాశాలు వచ్చాయి. కానీ నా రంగు వల్ల నాకు అవకాశాలు రావడానికి చాలా సమయం పట్టింది. చాలా కాలం వేచి చూడాల్సి వచ్చింది" అని విశాల్ తన మనసులోని మాట బయటపెట్టారు. ప్రస్తుతం యువత సినిమాల పట్ల చూపిస్తున్న ఉత్సాహం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని విశాల్ అన్నారు.

## బిజినెస్

### యుద్ధ ప్రభావిత రంగాలకు మద్దతు ఇస్తాం



పశ్చిమాసియా సంక్షోభంతో, దేశీయంగా ప్రభావితమైన రంగాలకు మద్దతు ఇవ్వడానికి, మూలధన వ్యయాల్ని పెంచడానికి ప్రభుత్వానికి తగినంత ద్రవ్యపరమైన వెసులుబాటు ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం వెల్లడించారు. యుద్ధం వల్ల తలెత్తుతున్న పరిస్థితిని ఎదుర్కోవడానికి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వడ్డీ రేట్లు మరింత తగ్గించేందుకు వీలుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థ దెబ్బతినకుండా మెరుగైన విధానాలు అనుసరించిన ఫలితం ఇప్పుడు కలిసొస్తోందని పేర్కొన్నారు. అధిక అప్పులు, భారీ ద్రవ్యలోటు కలిగిన అనేక దేశాలు ప్రస్తుత సంక్షోభ సమయంలో ఇబ్బంది పడుతున్నాయని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ (ఎన్‌ఐపీఎఫ్‌పీ) కార్యక్రమంలో మంత్రి వివరించారు. దశాబ్ద కాలంగా ద్రవ్య క్రమశిక్షణ పాటించినందునే.. ముడిచమురు ధర 50% పెరిగినా, మన దేశంలో డీజిల్, పెట్రోల్ రిటెయిల్ ధరలు పెంచలేదని, కీలక పెట్రో ఉత్పత్తులకు, దేశీయ టారిఫ్ ప్రాంతంలో పని చేసే ప్రత్యేక ఆర్థిక మండళ్ల (ఎస్‌ఈజెడ్)కు నిర్దిష్ట మినహాయింపులు ఇచ్చినట్లు వివరించారు. మార్చి 26న పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని ప్రభుత్వం తగ్గించడాన్నీ గుర్తు చేశారు. ఎగుమతులను నిరుత్సాహ పరచి, దేశీయంగా సరఫరాల్లో కొరత లేకుండా చూసేందుకు డీజిల్‌పై లీటరుకు రూ.21.50, విమాన ఇంధనం (ఏటీఎఫ్)పై లీటరుకు రూ.29.50 చొప్పున ఎగుమతి సుంకాన్ని విధించామన్నారు.

### ఎయిరిండియా సిఇఒ విల్సన్ రాజీనామా



ఎయిరిండియా సిఇఒ క్యాంప్‌బెల్ విల్సన్ రాజీనామా చేశారు. 2022 జనవరిలో టాటా గ్రూప్ ప్రభుత్వం నుండి ఎయిరిండియాను స్వాధీనం చేసుకుంది. 2022 మార్చిలో తలెత్తిన వివాదం నేపథ్యంలో, టర్కిష్ ఎయిర్‌లైన్స్ మాజీ చైర్మన్ ఇల్కర్ అయ్సి ఎయిరిండియా సిఇఒ పదవిని స్వీకరించేందుకు నిరాకరించడంతో అదే ఏడాది జులైలో విల్సన్ ఎయిరిండియా సిఇఒ, ఎండిగా నియమితులయ్యారు. విల్సన్ రాజీనామా చేయాలనే తన నిర్ణయాన్ని వ్యక్తం చేశారని, ఆ విషయాన్ని బోర్డుకు తెలిపారని, వెంటనే రాజీనామా చేశారని సంబంధిత వర్గాలు తెలిపాయి. విల్సన్ పదవీకాలం 2027తో ముగియనున్నప్పటికీ.. ముందుగానే ఆయన రాజీనామా చేశారని అన్నారు. ఎయిరిండియా అనుబంధ సంస్థ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ సింగ్ తన పదవీకాలం పూర్తి కావడంతో వైదొలిగారు. దీంతో ఈ ఏడాది మార్చి 19 నుండి ఆ పదవి ఖాళీగానే ఉంది. గతేడాది జూన్12న లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం అహ్మదాబాద్ నుండి బయలుదేరిన కొద్దిసేపటికే కూలిపోయిన సంగతి తెలిసిందే. 242 మంది ప్రయాణికుల్లో ఒకరు మినహా మిగిలిన వారంతా ఆ ప్రమాదంలో మరణించారు. ఈ ఘటనపై విల్సన్ తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్నారు.

### పిఎన్‌బి కస్టమర్లకు అలర్ట్..
### ఈనెల 15 తర్వాత ఆ ఖాతాలు క్లోజ్!

పంజాబ్ నేషనల్ బ్యాంక్ కస్టమర్లకు బిగ్ అలర్ట్. మూడు సంవత్సరాలుగా ఎలాంటి ట్రాన్సాక్షన్స్ జరపని ఖాతాలు, జీరో బ్యాలెన్స్ ఉన్న అకౌంట్లను క్లోజ్ చేసేందుకు నిర్ణయం తీసుకుంది పంజాబ్ నేషనల్ బ్యాంక్. ఈ నెల 16వ తేదీ నుంచి ట్రాన్సాక్షన్ జరగని ఖాతాలను క్లోజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఖాతాలు ఇనాక్టివ్ గా ఉండటం వల్ల మోసాలు జరిగే ప్రమాదం పొంచి ఉందని ఈ సందర్భంగా వెల్లడించింది. ఒకవేళ వినియోగదారులు తమ అకౌంట్లు కొనసాగించాలని కుంటే ఈ నెల 15వ తేదీలోపు కేవైసీ అప్డేట్ చేసుకోవాలని సూచనలు చేసింది. దాంతో పాటు మనీ ట్రాన్జక్షన్స్ కూడా రెగ్యులర్ గా చేయాలని కోరింది.

# భారత వృద్ధి అంచనాలకు కోత



ప్రస్తుత అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ఇంధన వనరుల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలతో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి తగ్గొచ్చని ఐసీఐసీఐ బ్యాంక్ ఓ రిపోర్ట్‌లో అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27లో భారత జీడీపీని గతంలో అంచనా వేసిన 7.2 శాతం నుంచి 6.8-6.9 శాతానికి తగ్గిస్తున్నట్టు పేర్కొంది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం, సరఫరా గొలుసులో తలెత్తిన అవరోధాలు దేశీయ ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్నాయని బ్యాంక్ ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా పారిశ్రామిక రంగానికి అవసరమైన ఇంధన సరఫరాపై ఈ నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. "పారిశ్రామిక ఇంధన సరఫరాపై ఆంక్షలు ఉన్నందున, గృహ అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనివల్ల ఎరువులు, సిరామిక్స్, లోహాలు, గాజు వంటి రంగాల ఉత్పత్తి ప్రభావితమయ్యే అవకాశం ఉంది" అని ఐసీఐసీఐ బ్యాంక్ నివేదిక స్పష్టం చేసింది. గతంలో 2022లో ఇంధన ధరలు పెరిగినప్పుడు తయారీ రంగం ఏ విధంగా మందగించిందో గుర్తు చేసింది. ప్రస్తుతం మార్చి నెల తయారీ పీఎంఐ 53.9కి పడిపోవడం తక్షణ ప్రభావానికి నిదర్శనమని పేర్కొంది.విదేశీ వాణిజ్యం, చమురు ధరల ప్రభావంపై ఐసీఐసీఐ బ్యాంక్ ఆందోళన వ్యక్తం చేసింది. చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల వద్ద కొనసాగడం వృద్ధికి ప్రతికూలమని తెలిపింది. చమురు ధరలు 111 డాలర్ల వద్ద ఉన్నప్పుడు (2012-14) వాస్తవ జీడీపీ 5.7 శాతానికి పడిపోయిన విషయాన్ని గుర్తు చేసింది. ప్రస్తుతం సరఫరా పరిమితులు హార్ముజ్ జలసంధి దిగ్బంధనం వల్ల ఎగుమతులు దెబ్బతినడం వంటి అంశాలు 2025-26లోని నాలుగో త్రైమాసికం, 2026-27లో మొదటి త్రైమాసికంపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఐసీఐసీఐ బ్యాంక్ తన నివేదికలో వెల్లడించింది. ఎగుమతుల్లో 15 శాతం వాటా ఉన్న గల్ఫ్ దేశాలకు రవాణా నిలిచిపోవడం కూడా ఈ వృద్ధి కోతకు మరో ప్రధాన కారణమని తెలిపింది.

# 2030కి మరో 25 లక్షల ఉద్యోగాలు



దేశీయ ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాల్లో 2030 నాటికి 20-25 లక్షల కొత్త ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఉద్యోగ కన్సల్టెన్సీ సంస్థ అడెకో ఇండియా అంచనా వేసింది. ఈ రెండు రంగాలు సామర్థ్య-ఆధారిత వృద్ధి దశలోకి ప్రవేశిస్తున్నాయని పేర్కొంది. కార్మిక శక్తిలో 30-35% మందికి నైపుణ్యాల పునఃశ్చరణ అవసరమని తెలిపింది. ఆసుపత్రులు, ఆయుష్, వృద్ధుల సంరక్షణ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, డయాగ్నొస్టిక్స్, టెలిమెడిసిన్, క్లినికల్ పరిశోధన, పబ్లిక్ హెల్త్ సిస్టమ్స్ వంటి రంగాల్లో నియామకాలు ఎక్కువగా స్పెషలైజేషన్, టెక్నాలజీ నైపుణ్యాలున్న వారికి లభిస్తాయని నివేదిక వివరించింది. 100 మందికి పైగా క్లయింట్ల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా ఈ నివేదిక రూపొందించినట్లు అడెక్కో తెలిపింది. విశ్వసనీయ మార్కెట్ పరిశోధన ఆధారాలు కూడా తోడయ్యాయి. ఈ నివేదిక ప్రకారం.. ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాల్లో వృద్ధి ఆర్థిక ప్రాబల్యంతో ముడిపడి ఉంటుంది. ఇది 2022లో జీడీపీలో 3.3 శాతంగా ఉండగా.. క్లినికల్ పరిశోధనా కార్యకలాపాలు, డిజిటల్ ఆరోగ్య స్వీకరణ, ఫార్మాస్యూటికల్ అభివృద్ధి, తయారీని ప్రపంచ వ్యాప్తంగా నిరంతరం అవుట్‌సోర్సింగ్ చేయడం వంటి వాటి మద్దతుతో 2030 నాటికి 5 శాతానికి చేరుకుంటుందని అడెక్కో ఇండియా అంచనా వేసింది. డయాగ్నొస్టిక్స్, ప్రివెంటివ్ హెల్త్‌కేర్, టెలిమెడిసిన్ వంటివి రెండో, మూడో అంచె పట్టణాలకూ విస్తరిస్తుండటంతో వీటికి గిరాకీలో 20-25% పెరుగుదల ఉంటుంది. సంక్లిష్ట జనరిక్స్, స్పెషాల్టీ థెరపీల, బయోలాజిక్స్ వైపు జరుగుతున్న మార్పునకు అనుగుణంగా, అధునాతన ఆర్ అండ్ డీ, రెగ్యులేటరీ ఉద్యోగాల కోసం నియామకాలు 25-30% పెరుగుతాయి. నియామకాల్లో 65-70% బెంగళూరు, హైదరాబాద్, ముంబయి, చెన్నై, దిల్లీ-ఎన్‌సీఆర్‌లలోనే కేంద్రీకృతమై ఉంటాయి. ఆసుపత్రి నెట్‌వర్క్‌లు, తయారీ క్లస్టర్‌లు, వికేంద్రీకృత డెలివరీ నమూనాల విస్తరణ మద్దతుతో పుణె, అహ్మదాబాద్, కోయంబత్తూర్ వంటి రెండో, మూడో అంచె నగరాల్లోనూ ఈ నియామకాలు క్రమంగా పెరుగుతున్నాయని అడెక్కో ఇండియా అసోసియేట్ డైరెక్టర్, హెడ్ ఆఫ్ సేల్స్-పర్మనెంట్ రిక్రూట్‌మెంట్ పీయుష్ సప్రూ వెల్లడించారు.

# రాయల్స్ హ్యాట్రిక్.. ముంబైపై ఘన విజయం




**గువాహటి :** ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. మంగళవారం జరిగిన పోరులో రాజస్థాన్ 27 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై ఘన విజయం సాధించింది. తద్వారా ఆడిన మూడు మ్యాచ్‌ల్లో హ్యాట్రిక్ విజయాలతో రాయల్స్ అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. రాజస్థాన్ నిర్దేశించిన 151 పరుగుల లక్ష్యఛేదనలో ముంబై 123/9 స్కోరుకు పరిమితమైంది. బర్గర్, బిష్ణోయ్, సందీప్ రెండేసి వికెట్లు తీశారు. టాపార్డర్ త్రయం రోహిత్‌శర్మ(5), రికల్టన్(8), సూర్యకుమార్(6)తో సహా కెప్టెన్ హార్దిక్‌పాండ్యా(9), తిలక్‌వర్మ(14) ఘోరంగా విఫలమయ్యారు. వర్షం అంతరాయం కారణంగా సుమారు రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించారు. కాగా ప్రత్యర్థి ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్.. 11 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ (32 బంతుల్లో 77రి, 10 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపు అర్ధ శతకానికి తోడు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (14 బంతుల్లో 39, 1 ఫోర్, 5 సిక్స్‌లు) వీరవిహారంతో ఆ జట్టు భారీ స్కోరు సాధించింది.

**దొరికిన బంతిని దొరికినట్టు..**

4, 6, 4, 4, 4.. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన రాయల్స్‌కు తొలి ఓవర్లోనే జైస్వాల్ అందించిన ఆరంభమది. 3.2 ఓవర్లకు కుదించిన పవర్ ప్లేలో జైస్వాల్, వైభవ్ కండల్లో కరెంటు నింపుకుని వచ్చినట్టుగా దొరికిన బంతిని దొరికినట్టుగా బౌండరీ లైన్ దాటించడంతో రాయల్స్ రన్‌రేట్ 20కి తగ్గకుండా సాగింది. ఈ మ్యాచ్‌కు ముందు వైభవ్.. బుమ్రాను ఎలా ఎదుర్కుంటాడనేదానిపై అందరూ ఆసక్తిగా ఎదురుచూడగా అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఈ బీహార్ కుర్రాడు స్టార్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. బుమ్రా, బౌల్ట్‌ను క్లబ్ స్థాయి బౌలర్లుగా మార్చేసి ధనాధన్ సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. బుమ్రా బౌలింగ్‌లో తాను ఎదుర్కున్న తొలి నాలుగు బంతుల్లో రెండు భారీ సిక్స్‌లు బాదిన అతడు ఆ తర్వాత బౌల్ట్ ఓవర్లోనూ స్కేర్ లెగ్ మీదుగా కళ్లు చెదిరే సిక్స్ కొట్టాడు. శార్దూల్ ఐదో ఓవర్లోనూ 6, 4, 6 దంచిన వైభవ్.. ఆఖరి బంతికి ఎక్స్‌ట్రా కవర్స్ మీదుగా భారీ షాట్ ఆడినా అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న తిలక్ వర్మకు చిక్కడంతో ముంబై ఊపిరి పీల్చుకుంది. తొలి వికెట్‌కు ఈ జోడీ 4.6 ఓవర్లలోనే 80 రన్స్ జతచేయడం విశేషం. ఆ తర్వాత జురెల్ (2)ను గజన్‌ఫర్ పెవిలియన్‌కు పంపగా హార్థిక్ 8వ ఓవర్లో బౌండరీతో యశస్వీ వరుసగా రెండో ఫిఫ్టీని పూర్తిచేశాడు. రెండు సిక్స్‌లు, ఒక బౌండరీతో ఊపు మీద కనిపించిన కెప్టెన్ పరాగ్ (20)నూ గజన్‌ఫర్ బోల్తా కొట్టించాడు. శార్దూల్ విసిరిన ఆఖరి ఓవర్లో 18 రన్స్ రాబట్టిన జైస్వాల్.. ఇన్నింగ్స్‌కు అదిరిపోయే ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు.

**ముంబై పోరాడినా..**

11 ఓవర్లలో 151 పరుగుల ఛేదనతో బరిలోకి దిగిన ముంబైకి ఆదిలోనే కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. ఆర్చర్ ఇన్నింగ్స్ మొదటి ఓవర్ ఆఖరి బంతికి రికల్టన్‌ను ఔట్ చేసి అదిరిపోయే ఆరంభాన్నిచ్చాడు. భారీ సిక్స్‌తో దూకుడు మీద కనిపించిన రికల్టన్..మరో షాట్ ఆడే ప్రయత్నంలో కీపర్ చేతికి చిక్కాడు. వచ్చి రావడంతోనే తనదైన శైలిలో సిక్స్ కొట్టిన సూర్యకుమార్ ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. బర్గర్ బౌలింగ్‌లో బౌండరీ దగ్గర ఆర్చర్ క్యాచ్‌తో రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. రెండు పరుగుల తేడాతో రోహిత్‌శర్మ..సందీప్‌శర్మ బౌలింగ్‌లో వికెట్ల ముందు అడ్డంగా దొరికిపోయాడు, బౌలింగ్ మార్పుగా వచ్చిన స్పిన్నర్ రవి బిష్ణోయ్ మూడు బంతుల వ్యవధిలో హార్దిక్‌తో పాటు తిలక్‌ను పెవిలియన్‌కు పంపాడు. దీంతో ముంబై 46 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. ఆఖర్లో రూథర్‌ఫర్డ్(25), నమన్ ధీర్(25) దూకుడుగా ఆడినా..ముంబై గెలుపు వాకిట నిలువలేకపోయింది.


## స్పోర్ట్స్

### పాలక్, ముకేశ్‌కు స్వర్ణం.. భారత్ బోణీ



**గ్రానాడ (స్పెయిన్) :** ఐఎస్‌ఎస్‌ఎఫ్ రైఫిల్ అండ్ పిస్టోల్ వరల్డ్ కప్‌లో భారత్ తొలిరోజే శుభారంభం చేసింది. 10 మీటర్ల ఎయిర్‌పిస్టోల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత యువ షూటర్లు పాలక్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముకేశ్ పసిడి గురిపెట్టారు. ఫైనల్‌లో భారత ద్వయం 487.7 పాయింట్లు స్కోరు చేసి స్వర్ణం గెలుచుకోగా చైనా (484.8)కు రజతం, హంగేరి (414.9) కాంస్యం దక్కించుకున్నాయి. క్వాలిఫికేషన్ రౌండ్‌లో చైనా ద్వయం క్వియాంజు యావొ, కై హు (586)తో పోటీపడి 581 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచిన భారత జోడీ.. ఫైనల్‌లో మాత్రం సత్తాచాటింది. పాలక్, ముకేశ్ ప్రదర్శన జూనియర్ స్థాయిలో రికార్డు కావడం గమనార్హం.

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వార్నర్ అరెస్ట్



**సిడ్నీ :** పరిమితికి మించి మద్యం సేవించి కారు నడిపిన కేసులో ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు డేవిడ్ వార్నర్‌ను ఆస్ట్రేలియా పోలీసులు అరెస్ట్ చేశారు. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో కరాచీ కింగ్స్ తరఫున ఆడుతున్న వార్నర్.. ఏడు రోజులు సెలవు దొరకడంతో స్వదేశానికి వెళ్లాడు. మంగళవారం అతడు మద్యం తాగి కారును డ్రైవ్ చేస్తుండగా మరోబ్ర అనే ప్రాంతలో పోలీసులు బ్రీత్ అనలైజర్ టెస్టు చేయడంతో ఆ పరీక్షలో అతడికి పాజిటివ్ వచ్చింది. దీంతో వార్నర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఆ తర్వాత బెయిల్‌పై విడిచిపెట్టారు. త్వరలోనే పాక్‌కు రానున్న వార్నర్.. వచ్చే నెలలో కోర్టుకు హాజరవుతాడని సమాచారం.

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ **RNI :**TEL TEL / 2023/ 84132